నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
శనివారం | అక్టోబర్ 07, 2023 | www.navatelangana.com



సికింద్రాబాద్ గణపతి దేవస్థానంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని గణపతి ఆలయ చైర్మెన్ వొడెల సత్యనారాయణ ఆధ్వర్యంలో మన్యసుక్త ఆయుష్య హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం తథ్యం

-తెలంగాణ ఉద్యమ నేత ఆర్.వి మహేందర్ కుమార్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయాన్ని సాధించి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని తెలంగాణ ఉద్యమ నేత గోషామహల్ నియోజకవర్గం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఆర్ వి మహేందర్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఓ హెూటల్లో లో తెలంగాణ ఉద్యమ నేత ఆర్వీ మహేందర్ కుమార్ అధ్యక్షతన హైదరాబాద్ పరిధిలోని 24 నియోజకవర్గాలకు చెందిన 2001 ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ మహేందర్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఉద్యమకారులంతా బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా చేయాలని పిలుపునిచ్చారు. ఆర్వి మహేందర్‌కుమార్‌కు గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలని తీర్మానించారు. త్వరలో తీర్మాన ప్రతిని సీఎం కేసీఆర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌లను సమర్పిస్తామని తెలిపారు. 2001 తెలంగాణ ఉద్యమకారులు ప్రశాంత్ శ్రవణ్ గంగా కిషన్ అమర్నాథ్ రెడ్డి శ్రీనివాస్ మోహన్ రావు తోట శ్రావణ్ ఉద్యమకారులు పాల్గొన్నారు.

గంధం క్వీని విక్టోరియా క్రీడాకీర్తి..ఎందరికో స్ఫూర్తి

- అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ క్వీని విక్టోరియాకు ఎమ్మెల్యే ఘన సన్మానం
- ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరెన్నో పతకాలు సాధిస్తా : క్వీని విక్టోరియా వెల్లడి

నవతెలంగాణ-అంబర్‌పేట



యూరప్ ఖండంలోని సెర్బియా రాజధాని బెల్గ్రేడ్‌లో జరిగిన ఓపెన్ వాటర్ ఫిన్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో అంబర్ పేట ప్రాంతానికి చెందిన క్వీని విక్టోరియా పతకాలు సాధించిన తీరు అద్భుతమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బర్కత్‌పు రలోని తుల్జా భవన్‌లో ఆమెకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై గంధం క్వీని విక్టోరియాను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గానికి చేసిన స్విమ్మర్ క్వీన్ విక్టరియా ప్రపంచ వ్యా ప్తంగా 17 దేశాల నుంచి భా రతదేశం తరపున పాల్గొని పతకాలు తీసుకురావడం గొప్ప విషయమని, భారతదేశానికి బంగారు పతకం, రజత పతకం సాధించటం చాలా గొప్ప విషయమన్నారు. క్వీన్ విక్టరియా ఎందరో మహిళలకు గొప్ప స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఇలాంటి మరెన్నో విజ యాలు నమోదు చేసి దేశ ప్రతిష్టను, తెలుగు గౌరవాన్ని, మహిళల ఆత్మ విశ్వాసాన్ని పెంచాలని ఆకా ంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహి స్తుందని, గంధం క్వీన్ విక్టోరియాకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగాసహాయసహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.క్వీన్‌విక్టరియా కోచ్‌లు దినేష్ రజోరియ, రాధికలను ఎమ్మెల్యేలను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి, అంబర్‌పేట కార్పొరేటర్ ఈ.విజయ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గెలవయ్య, కృష్ణగౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మ దేవ్, బాగ్ అం బర్ పేట డివిజన్ అధ్యక్షుడు చంద్ర మోహ న్, పెంట రమేష్ పాల్గొన్నారు.

మీడియాపైన బీజేపీ దాడిని అపకపోతే ఉద్యమిస్తాం



ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కే.అశోక్ రెడ్డి డిమాండ్

నవ తెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్యక్రమాలను నిరంతరం ఎండగడుతూ ప్రజలకు చేరువ చేస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా న్యూస్‌క్లిక్ ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థ హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిలను ఢిల్లీ పోలీసులు క్రూరమైన ఉపా ఆరోప ణలను ఉపయోగించి అరెస్టు నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యానగర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి మాట్లాడు తూ ఢిల్లీకి చెందిన పలువురు జర్నలిస్టుల ఇండ్లపై 'రైడ్' చేసి, వారి ల్యాప్‌టాప్‌లు అండ్ ఫోన్‌లను ఢిల్లీ పోలీసులు స్వాధీనం చేసుకు న్నారని ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారతదేశం స్థానం, దిగువ 20 దేశాలకు దిగజారడం ప్రమాదమని వారు అన్నారు బీజేపీ ప్రభుత్వం ఇలాంటి దిక్కుమాలిన చర్యలు ప్రజలు గమనిస్తున్నారని వారు అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పి అధికార అహంకారాన్ని దించుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో అరుణ్, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

- కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట



స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తానని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారంబాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధి లోని చే నెంబర్ రామాలయం టెంపుల్ వద్ద జరుగుతున్న డ్రయినేజీ పైపులైను పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి స్థానిక బస్తీవాసులతో కార్పొరేటర్ సమస్యలు అడిగి తెలుసుకుని కార్పొరేటర్ మాట్లాడుతూ పైపులైను పనులు సక్రమంగా జరగాలని అదే విధంగా బస్తీ వాసులకు ఎటువంటి ఇబ్బ ంది కలవకుండా తొందరగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి ,బిఆర్ఎస్ డివిజన్ అధ్య క్షులు చెంగలి చంద్రమోహన్ నాయకులు జమ్మిచెట్టి బాలరాజు, కాశం శ్రీహరి ముదిరాజ్, సునీల్ కుమార్, ట్యూషన్ శేఖర్, స్వా మి, రమేష్ ముదిరాజ్, బాలకృష్ణ గౌడ్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

అగ్రకులాల ఏజెండాను కొనసాగిస్తున్నారు

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ
- ఈనెల 15న బీసీల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం

నవతెలంగాణ - ముషీరాబాద్



ప్రధాని నరేంద్ర మోడీ బీసీ ప్రధానిగా ముఖం చూపిస్తూ అగ్రకులాల ఏజెండాను కొనసాగిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం విద్యానగర్ బి.సి భవన్ లో బీసీ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎర్ర సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ. ఈ రిజర్వేషన్లు అసమతౌల్యత విధానాల కారణంగానే అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా 89 మార్కులకే కానిస్టేబుల్ ఉద్యోగం వస్తే బీసీల కట్ ఆఫ్ మార్క్ 104 మార్కుల కొచ్చే దుస్థితి వచ్చిందని ఆయన తెలిపారు. బీసీలు 70 శాతం పైగా ఉన్న పాలమూరు, ఇందూరు జిల్లాలకు వచ్చిన ప్రధాన మోడీ బీసీ రిజర్వేషన్లు అంశం, మహిళా రిజర్వేషన్లు బిసి సబ్ కోట అంశంపై ఒక మాట కూడా మాట్లాడకపోవడం అన్యాయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల జనగణన డిమాండు తారాస్థాయికి వచ్చినందునే జనగణను పెండింగ్ లో పెట్టి బీసీలకు, మహిళలకు అన్యాయం చేస్తూ 2శాతం ఉన్న అగ్రకులాలకు 10శాతం అవకాశం ఇచ్చే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ప్రశ్నార్ధకం కావద్దనే దూరాలోచనతోనే ఈ పని చేశారని ఆయన ఆరోపించారు. 15న కాచిగూడ మున్నూరు కాపు భవన్ హాల్ నందు రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమా వేశం "బిసిలమహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ మహాసభకు అన్నిమండలాలు, 33 జిల్లా కార్యవర్గాలు, బీసీ కుల సంఘాలు, అనుబంధ సంఘాలు అన్నిటితో సమా లోచన చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలి పారు. ఈ సమా వేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ, పి. సుధాకర్, ఎన్. శ్రీనివాస్ యాదవ్, నందగోపాల్, కృష్ణుడు, వేముల రామకృష్ణ, బాల్ రాజ్ యాదవ్, సత్తయ్య కురుమ, బట్టు మురలి జగన్ ముదిరాజ్, బత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు

- రోహిణి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సిహెచ్ సంపత్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



బద్రుక జూనియర్ గర్ల్స్ కళాశాలలో విద్యార్థినిలకు రక్తహీనత ,దంత పరీక్షలు నిర్వ హించారు. శుక్రవారం రోహిణి పౌండేషన్, ఆర్ బి ఎస్ కే కింగ్ కోఠి క్లస్టర్ సంయుక్త ఆధ్వర్యంలో బద్రుక జూని యర్ గర్ల్స్ కళాశాలలో ఉచిత రక్తహీనత, దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారు లకు దంత,రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిణి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సిహెచ్ సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎనేమి యా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులకు రక్తహీనత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామ న్నారు. విద్యా ర్థుల్లో రక్తహీనత సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నా మన్నారు.అనంతరం మందులు, డెంటల్ కిట్ లో విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, రోహిణి ఫౌండేషన్ సభ్యురాలు డాక్టర్ విమల, డాక్టర్ నిష్వ, ఫార్మసిస్ట్ అలేఖ్య, కృష్ణవేణి, యు.సుధాకర్, కళాశాల విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులు ప్రభుత్వానికి కష్టాలు పట్టవా?

- రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్
- చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం ఉధృతం చేసిన ఏఆర్‌డబ్ల్యూఎఫ్,
- పలువురు నాయకులు, కార్యకర్తల అరెస్టు

నవతెలంగాణ-బంజారాహిల్స్



రోడ్డు రవాణా రంగ రక్షణ, కార్మిక హక్కులను, ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఛలో రాజ్ భవన్ కార్యక్రమానికి ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఏఆర్ డబ్ల్యూఎఫ్) పిలుపునిచ్చింది. శుక్రవారం ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ నుండి ర్యాలీగా రాజ్ భవనికి ప్రదర్శనగా వెలుతున్న నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.నాయుకులను,కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పోలిస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో రవాణా రంగం పాత్ర కీలకమైనది. 85శాతం ప్రయాణికులు 60శాతం వస్తువులు రోడ్డు రవాణా ద్వారా జరుగుతున్నదన్నారు. జీడీపీలో రవాణా రంగం యొక్క భాగం 4.60శాతం గా ఉన్నదనీ వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉపాధి కల్పించే రంగం కూడా రవాణా రంగమే సుమారు 10 కోట్ల మంది రవాణా కార్మికులు ప్రత్యక్షంగా పనిచేస్తున్నారన్నారు. వీరిలో 95 శాతం మంది అసంఘటిత రంగంలో ఉన్న ఈ కార్మికుల స్థితిగతులు చాలా దుర్భరంగా ఉన్నాయని తెలిపారు. కనీస వేతనాలు సక్రమంగా వీరికి చెల్లించడం లేదని, ఈ కార్మికులు చట్టబద్ధమైన పిఎఫ్, ఈఎస్ఐ, పని గంటలు లేవు, సామాజిక భద్రతా లేదు. ఈ పరిస్థితులు మారాలి. ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారనే దానితో నిమిత్తం లేకుండా స్వయం ఉపాధి కార్మికులతో సహా కార్మికులందరికీ చట్టబద్ధమైన ప్రయోజనాలను వర్తింపజేయాలన్నారు. అసం ఘటిత రంగంలో ఉన్న రోడ్డు రవాణా కార్మికులందరికీ సామాజిక భద్రత చట్టాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఉబర్, ఓలా, రాపిడో, పోర్టల్ లో పనిచేసే డ్రైవర్లు "ఆప్" అనుసంధానంగా ఉంటూ అనేక బాధలకు గురవుతున్నరాన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్ బాబు, ఎల్. కోటయ్య, జె. రుద్ర కుమార్ నాయకులు అసిఫ్, ఉమేష్ రెడ్డి, ముఖేష్, ఎండి. ఖాలిం, అహ్మద్ ఖాన్, అల్ల బష్, అబ్దుల్ నబీ, కోటి, రాములు, ఖయ్యాం అమిద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాల గడువు పొడిగింపు : డీఐఈవో ఒడ్డెన్న

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల గడువును ఈనెల 9వ తేదీ వరకు పొడిగించినట్టు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.ఒడ్డెన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశం కోసం విద్యార్థులు దగ్గరలోని జూనియర్ కళాశాలలో సంప్రదించాలని ఆయన సూచించారు.

దూరవిద్యలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా దూరవిద్యలో పది, ఇంటర్ ప్రవేశాలకు మరోసారి గడువును అక్టోబర్ 13వ తేదీ వరకు పొడిగించినట్టు హైదరాబాద్ డీఈవో ఆర్. రోహిణి, కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పది, ఇంటర్ విద్యార్థులు ప్రవేశం పొందడానికి రూ.100(టెన్త్), రూ.200(ఇంటర్) అపరాధ రుసుంతో ఈ గడువు పొడిగించినట్టు తెలిపారు. ఇతర వివరాల కోసం విద్యార్థులు సమీపంలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలు గల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్ లేదా జిల్లా డీఈవో కార్యాలయ పక్కనే ఉన్న దూర విద్యాకేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

రెండో రోజూ కలెక్టరేట్ ఎదుట శాంతియుత సమ్మె

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్రవ్యాప్తంగా ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల టెక్నికల్ వింగ్ వారు ఉద్యోగ భద్రత కోసం చేస్తున్న శాంతియుత సమ్మె కొనసాగుతుంది. రెండో రోజు శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ఎదుట జిల్లాలోని డీపీఎం, మండల పంచాయతీ ఆపరేటర్లు, గ్రామస్థాయి పంచాయతీ ఈ-ఆపరేటర్లు చేపట్టిన శాంతియుత సమ్మెకు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమ, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.రమ మాట్లాడుతూ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల టెక్నికల్ వింగ్ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వీరందరినీ రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఉద్యమాలను అణిచి వేయాలని చూస్తే ఉవ్వెత్తున ఎగిసి పడుతాయన్నారు. పర్మినెంట్ చేయకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీపీఎం ఆరిఫ్, డీపీఓ కార్యాలయ ఆపరేటర్ నరేష్, పంచాయతీ ఆపరేటర్లు దశరథ, రాము, నాగరాజు, పారిజాత, అరుణ, అపర్ణ, శారద, చందు ప్రియ, శ్రీకాంత్, సురేష్, ప్రవీణ్, నాగరాజు, విజయ్ భరత్, శ్రావణ్, సంతోష్, మధు, పవన్, ఉదయ్, రేణుక, భాగ్యలక్ష్మి, రాజశేఖర్, మహేందర్, గ్రామస్థాయి పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



మన బస్తీ మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిస్థాయిలో మారిపోతున్నాయని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం అమీర్ పేట లోని డీకే రోడ్డులో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు హెూంమంత్రి మహమూద్ అలీతో కలిసి అల్పాహారం వడ్డించి, ముఖ్యమంత్రి అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి శ్రీనివాస్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని హెూం మంత్రి మహమూద్ అలీ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ,కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు, మన బస్తీ మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. హైదరాబాద్ జిల్లాలోని 868 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,46,086 లక్షల మంది విద్యార్థులకు ఈ అల్పాహారం అందించాబడుతుందని తెలిపారు. వారం రోజులపాటు రోజుకొక రకం పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల సిబ్బంది కూడా విద్యార్థులకు వడ్డించే అల్పాహాం నాణ్యతగా ఉండే విధంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వెంకటేష్, విద్యాశాఖ కార్పొరేటర్ సరళ, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, తహసిల్దార్ దేవయ్య గౌడ్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ లింక్ రోడ్డుకు భూమిపూజ

నవతెలంగాణ-ఓయూ



ఓయూ ఎన్సీ ఈ జంక్షన్ నుండి అడిక్మెట్ ఫ్లైఓవర్ పార్లర్ ఉస్మానియా కాంపౌండ్ వాల్ లింక్ రోడ్డుకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూ టీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఓయూ వీసీ ప్రొ.రవీందర్‌తో కలిసి మరియు బి ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.16.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న లింక్ రోడ్డును మున్సిపల్ శాఖ మంత్రివ కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యా ర్థులకు మరింత దగ్గరయ్యారని, ఫ్లైఓవర్ 1.20 కిలోమీటర్‌తో అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. జనవరి 26 వరకు ఈ రోడ్డు అందుబాటులో వస్తుందని వీసీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓయు రిజిస్ట్రార్ ప్రో.పి.లక్ష్మీ నారాయణ, అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు,ఓయూ బిల్డింగ్ డివిజన్ అధికారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ అత్తాబ్ సాహెబ్ పుట్టినరోజు వేడుకలు.

పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మైనార్టీ సెల్ అధ్యక్షులు డా.అఫ్తాబ్ సాహబ్ పుట్టినరోజు వేడుకను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో భాగంగా జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, మాగంటి గోపినాథ్ పాల్గొని గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో అప్పుఖాన్, తన్ను ఖాన్,రామకృష్ణ, శ్యామ్ రావు, నాయకులు స్నేహితులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష..జరిమానా

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మం దికి, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 21 మందికి ,శుక్రవారం నాంపల్లి కోర్టులో రూ.58 వేల రూపాయల జరిమానా విధించినట్లు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు. అనంతరం ముగ్గురికి జరిమానా తో పాటు నాలుగు రోజుల జైలు శిక్ష కూడా విధించడం జరిగిందని జూబ్లీహిల్స్ టాఫిక్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ మీడియాకు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని, ప్రమాదాలు చేసి ప్రాణాలు కోల్పోకుండా, ఇతరుల ప్రాణాలు తీయకుండా జాగ్రత్త వహించాలని, చట్టానికి భయపడి వాహనాలు నడపాలని వాహనదారులను హెచ్చరించారు.

'డబుల్' ఇండ్ల చీకటి భాగోతంపై మల్లారెడ్డి నోరు విప్పాలి



- ఇండ్ల పంపిణీలో గోప్యత ఎందుకు
- టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

డబుల్ బెడ్‌రూం ఇండ్ల చీకటి బాగోతంపై మంత్రి మల్లారెడ్డి నోరు విప్పాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఓబీసీ డిక్లరేషన్ కమిటీ కో-చైర్మెన్ తోటకూర వజ్రేష్ యాదవ్ డిమాండ్ చేశారు. మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తూముకుంటలోని జిల్లా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వజ్రేష్ యాదవ్ మాట్లాడారు. స్థానికుల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన మల్లారెడ్డి స్థానికేతరులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తుంటే సోయి లేకుండా ఏం చేస్తున్నావు అని ప్రశ్నించారు. మేడ్చల్ నియోజకవర్గం శామిర్‌పేట, తూముకుంట ప్రాంతాల్లో స్థానికేతరులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో మంత్రి మల్లారెడ్డి దొంగ నాటకాలు ఆడుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ విషయంపై మంత్రి మల్లారెడ్డికి స్పందించే దమ్ము ఉందా..? అని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్ కేటాయింపుల్లో స్థానికులు పేదలుగా కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. పజల మధ్య పారదర్శకంగా చిట్టీలతో డ్రా తీయాల్సింది పోయి ఆన్‌లైన్‌లో డ్రా తీసి ఇండ్లను కేటాయించడమేంటని ప్రశ్నించారు. ఆన్‌లైన్ ద్వారా బీఆర్ఎస్ నాయకులకే ఇండ్లు కేటాయించినట్టు ఆరోపించారు. ఇది నిజం కాదని మంత్రి మల్లారెడ్డి నిరూపించగలరా..? అని ప్రశ్నించారు. ఓట్లేసి గెలి పించిన ప్రజలకు ఇచ్చే బహుమతి ఇదేనా..? అని మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి ప్రజలను మోసం చేస్తున్న తీరును కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజల్లో ఎండబెడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఏ బ్లాక్ అధ్యక్షులు పోచయ్య, తూముకుంట మున్సిపాలిటీ, శామీర్‌పేట్ మండలం, మేడ్చల్ మండలం, గుండ్ల పోచమ్మపల్లి మున్సిపాలిటీ, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ల అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, వైస్ గౌడ్, గోమారం రమణ రెడ్డి, సాయి పేట శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, టీపీసీసీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ముజీబ్, శామీర్ పేట్ మండల మాజీ జెడ్పీటీసీ బాలేష్, కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ భరత్ సింగ్, కౌన్సిలర్ చాప రాజు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా గారిని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్.గౌతమ్‌రావు మర్యాద పూర్వం కలిసి సన్మానించారు. ఈ సంధర్బంగా తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

-నవతెలంగాణ-అంబర్‌పేట:





ఖైరతాబాద్ నియోజకవర్గంలోని డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కమ్యూనిటీ హాల్, మహాభారత్ నగర్ కమ్యూనిటీ హాల్లలో మహిళలకు బతుకమ్మ చీరలను చేసిన స్థానిక కార్పొరేటర్ నియోజకవర్గ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి పంపిణీ చేశారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు మైనారిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్ని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-బేగంపేట

తుర్కయంజాలలో చందన బ్రదర్స్ వారి మాల్ ప్రారంభం

నవతెలంగాణ-బేగంపేట

తెలంగాణ ప్రజలకు ఎంతో సుపరిచితమైన ప్యాబ్రీసెంటర్ చందన బ్రదర్స్ వారి మాల్ ఇప్పుడు తుర్కయంజలలో మరో షాపిం గ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవాన్ని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రముఖ సినీతార అను ఇమాన్యుయల్ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం చేశారు. చుటు ప్రక్కల ఇదే అతిపెద్ద షాపింగ్ మాల్ కావడం విశేషమని సత్య నారాయణతెలిపారు. సువిశాలమైన సకుటుంబ వస్త్ర ప్రపంచంఅత్యాధునికంగాఅంతర్జాతీయ షాపింగ్ అనుభూతి కస్టమర్లకు అందిస్తూ కుటుంబమంతటకీ కావలసిన వస్త్రాలు హెూల్‌సేల్ ధరలకే విక్రయిసున్నట్లు, 200 మందికిఉపాధి కలిపిస్తున్నట్లు సంస్థ అధినేత తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహార పథకం ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కోసం శుక్రవారంమంత్రి కేటీఆర్ మారేడపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్య మంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఒకటో తరగతి నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు రెండు రకా ల అల్పాహారాలను ఉచితంగా అందజేసేందుకు ఏర్పాటు చేశామని, విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందివ్వాలనే ఉద్దేశంతో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకానికి ప్రవేశపెట్టామని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలోని 23 లక్షల మంది పిల్లలకు ఇక నుంచి ప్రతి రోజూ సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం కింద అల్పాహారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రాస్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, బోర్డు మాజీ సభ్యులు నళిని కిరణ్, అనితా ప్రభాకర్, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అరెస్టులకి వీసీ బాధ్యత



నవతెలంగాణ-ఓయూ

ఒక్క పిలుపు ఇస్తే హాస్టల్‌లోకి వచ్చి అరెస్ట్‌లు చేస్తారా అని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ నర్సింహా అక్రమ అరెస్టు దారుణమని పలు విద్యార్థి సంఘాలు తెలిపాయి. కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటామని ఒక పిలుపు మేరకు టీఎస్‌పీజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ నరసింహను పోలీసులు అక్రమ అరెస్టు చేశారు. శుక్రవారం ఆయనను అరెస్ట్ చేసి తీసుకొని వెళ్లడం ఈ ప్రభుత్వనికి సిగ్గు చేటు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, వీసీ పర్మిషన్ లేకుండా పోలీసులు ఒక పరిశోధక విద్యార్థిని అరెస్ట్ చేయ డానికి వీసీ బాధ్యత వహించాలని, ఇలాంటి అరెస్టు ఏ యూని వర్సిటీలో జరగదని, వీటన్నిటికి వీసీనే బాధ్యత వహించాలన్నారు. టీఎస్‌పీజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ నరసింహ అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ఓయూ పోలీస్ స్టేషన్‌లోపలు విద్యార్థి సంఘాల నేతలు,తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ - స్టేట్ చైర్మన్ చంద్రశేఖర్ అండ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ అరెస్ట్ అక్రమని రాష్ట్ర చైర్మన్ ఇచ్చిన పిలుపు మేరకు ఓయూలో ఉన్న అన్ని విద్యార్థి సంఘాలు, జాక్ చైర్మన్లు, చైర్మన్ గద్దల అంజిబాబు, జై భీమ్ మీడియా అధినేత సీఈఓ బరిగల శివ , బీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు పులిగంటి వేణు గోపాల్, ఓయూ జేఏసి చైర్మన్ ఓరుగంటి కృష్ణ, ఎస్‌యూఐ ఓయూ ప్రెసిడెంట్ మెడ శ్రీను ఓయు బిఎస్ఎఫ్ అధ్యక్షులు పోమల అంబేద్కర్, డీబీసీఎ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్,ఎస్ ఎస్‌యు స్టేట్ ప్రెసిడెంట్ నవీన్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ అజయ్, వినయ్, టీఎస్పీ జేఏసి ఐటీ సెల్ ఇంచార్జి రవితేజ తోపాటు వివిధ రాష్ట్ర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజి మహారథయాత్రనూ విజయవంతం చేయాలి

- బ్రాహ్మణ సంఘాల నాయకులు,రాజకీయ విశ్లేషకులు తురగా శ్రీరామ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

విశ్వమానవాళి శ్రేయస్సు అనే పవిత్ర ఉద్దేశాన్ని కాంక్షిస్తూ సర్వ సంపదలు, సమస్త విలువలతో కూడిన దివ్య కాంతులతో మహా ఋషుల ఘోర తపస్సు వల్ల భారతదేశ నిర్మాణం జరిగిందని బ్రాహ్మణ సంఘాల నాయకులు, రాజకీయ విశ్లేషకులు తురగా శ్రీరామ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఛత్రపతి యువసేన అధ్యక్షులు యోగేష్ ప్రభు స్వామి,రాష్ట్రీయ సాధు సంరక్షణ సమితి కళ్యానందు స్వామిలతో కలిసి పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ పదునాలుగు సం వత్సరాల యుక్త వయసు నుండి శతృవులకు చెమటలు పట్టించారు. సరిగ్గా మూడున్నర శతాబ్దాల క్రింద ఆయనకు పట్టాభిషేకం జరిగింది. ఆ దివ్య ముహూర్తాన్ని పురస్కరించుకొని. తెలుగు రాష్ట్రాలలో చారిత్రాత్మక మహారథయాత్రకు స్ఫూర్తిని నింపాలని, అక్టోబర్ 8నుండి నిర్వహిస్తున్న మహారథయాత్రలో ప్రతీ హిందూ బంధువును జాగృతిపరచడానికి విస్తృత స్థాయిలో అందరూ పాల్గొనాలని బ్రాహ్మణ సంఘాల నాయకులు,రాజకీయ విశ్లేషకులు తురగా శ్రీరామ్ పిలుపునిచ్చా రు.క్రూరమైన మొఘలుల పాలనను మట్టుబెట్టి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను నిలబెట్టిన యోధుడి వారసులమైన మనం ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ పునరంకితం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో చత్రపతి శివాజీ ఆహ్వానం కమిటీ కన్వీనర్,రమేష్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.



ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ఇవ్వాల్సిందే



- జన విజ్ఞాన వేదిక

నవతెలంగాణ-బంజారాహిల్స్

భారత వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక విజయాలను తీసుకొచ్చిన ప్రొఫెసర్ ఎంఎస్, స్వామినాథన్‌కు భారతరత్న ఇవ్వాలని జన విజ్ఞాన వేదిక కోరుతుంది. శుక్రవారం ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెస్ స్వామినాథన్ భారతదేశానికి వ్యవసాయ రంగానికి చేసిన సేవలను స్మరించుకుంటూ సెమినార్ నిర్వహించారు. దీనితో పాటు న్యూఢిల్లీలోని ఐసిఏఆర్ మాజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ సోమమర్ల, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రసంగించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెస్ స్వామినాథన్ సాధించిన విజయాలు, వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను వివరించారు. దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న రోజుల్లో గోధుమ, వరి వంగడాలు అధిక ఉత్పత్తిని సాధించే విధంగా వంగడాలను తయారు చేసి దేశ ప్రజలకు ఆహార కొరత లేకుండా తీర్చారని చెప్పారు. స్వామినాథ లాంటి శాస్త్రవేత్తలు ఈ దేశానికి మరింత మంది అవసరమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతి ఒక్కరికి స్వామినాథన్ జీవితం ఒక స్ఫూర్తి కావాలన్నారు స్వామినాథన్ చేసిన కృషిని పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు.హరిత విప్లవ స్ఫూర్తి ప్రదాత స్వామినాథన్ స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వ్యవసాయ రంగానికి సేవలందించాలని సూచించారు. ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అధికారి పాండురంగ నాయక్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్ర కుమార్, గణిత శాస్త్ర విభాగ అధిపతి నవీన్ చందర్ రాజు, గణిత శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి ఎస్. లింగస్వామి, నగర నాయకులు విద్యాసాగర్ రాజశేఖర్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సెక్యూరిటీ సిబ్బంది చెంపచెల్లుమనిపించిన హెూంమంత్రి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ హెూం మంత్రి మహమూద్ అలీ తాజాగావివాదంలో చిక్కుకున్నారు. సహనం కోల్పోయిన హెూం మంత్రి తన వ్యక్తిగత సహాయకుడు, గన్‌మన్ అ యిన కానిస్టేబుల్ చెంప చెల్లుమనిపించారు. మంత్రి తల సానీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబు తుం డగా ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలి పిన వివరాల మేరకు అమీర్‌పేటల డీకే రోడ్డులోని ప్రభు త్వ పాఠశాలలో విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహారం కార్యక్రమాన్ని మంత్రులు తలసాని శ్రీనివాస్ , హెూం మంత్రి మహమూద్ అలీ ప్రారం భించారు. శుక్రవారం మంత్రి తలసాని జన్మదినం సందర్భంగా మంత్రి మహమూద్ అలీ ఆలింగనం చేసుకుని శుభాకా ంక్షలు తెలిపారు.తర్వాత తాను తెచ్చిన ఫ్లవర్ బోకే ఇద్దా మను కున్నారు. ఆ బోకే తనతో పాటు సెక్యూరిటీగా ఉండే వ్యక్తి దగ్గరలేదు. దాంతోదగ్గరకు పిలిచిలాగి లెంపకాయ కొట్టా రు.ఏంజరిగిందో అర్థం కానీ ఆసెక్యూరిటీ తేరుకుని హెూంమంత్రి వైపు చూశారు. అదే సమయంలో వెనుక ఉన్న హెూంమంత్రి పీఏ పూల బోకేను ఇవ్వడంతో అది తలసానికి ఇచ్చారు. ఒక్కసారిగా జరిగిన ఘటనతో అక్క డున్న వారంతా అవాక్కయ్యారు. అకారణంగా సెక్యూరిటీ సిబ్బందిని హెూంమంత్రి కొట్టడం వీడియోల్లో రికార్డు అ యింది.ఆ వీడియో వైరల్‌గా మారింది. కాగా తనకు సెక్యూరిటీగా ఉండే అంగరక్షకుడిపై హెూంమంత్రి చేయి చేసుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది నిర ంతరం అప్రమత్తంగా ఉండి వారి భద్రతను పర్యవేక్షిస్తారే కానీ బోకేలు మో య డం, మంచినీళ్ల అందించడం వంటి పనులు చేయ రని పలు వురు అభిప్రాయపడ్డారు.హెూం మంత్రే చేసు కోవడం ఏ మాత్రం క్షమార్హం కాదంటు న్నారు.ఇదిలా ఉండగా హెూంమంత్రిపై కేసు నమోదు చేయాలని ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

ఘనంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు వేడుక



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వరప్రసాద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-బేగంపేట



మంత్రి తలసానిశ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా రాంగోపాల్ పేట ఇన్స్పెక్టర్ లింగేశ్వర్ పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.



మంత్రి తలసానికి శుభాకాంక్షలు తెలిపిన ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ
నవతెలంగాణ-కంటోన్మెంట్

హైదరాబాద్ జిల్లా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని దళిత చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పడి నవీన్ కుమార్ మాదిగ శనివారం మంత్రి తలసానికి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేసే నాయకుడు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అని ఆకాంక్షించారు.



శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా బేగంపేట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



బేగంపేట ఫోటో రైట్ అప్ 8.. మంత్రి తెల్సాని శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా తన నివాసానికి వెళ్లిన మానేపల్లి జ్యువెలర్స్ సీఈఓ మురళీకృష్ణ, శ్రీకృష్ణ సిల్క్స్ సీఈఓ గౌతమ్ జైన్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు

బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి తలసాని



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పండితులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయంలో పునరుద్దరించిన అద్దాల మండపాన్ని మంత్రి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి తలసాని పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అమీర్పేట డివిజన్ బల్కంపేటలోశుక్రవారం మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి కార్యాలయంలో, పార్టీ ఆధ్వ ర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి హాజరై కేక్ కట్ చేశారు. ముందుగా మహిళా నాయకులు, కార్యకర్తలు మంత్రికి మంగళహారతులతో స్వాగతం పలికి నుదుటన తిలకం దిద్దారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు సంతోష్, అశోక్ యాదవ్, శివ, కూతురు నర్సింహా, కుమార్, వనం శ్రీనివాస్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



తలసానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సోమ భరత్‌కుమార్

నవతెలంగాణ-ఓయు

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను విజయ డెయిరీలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను విజయ డైరీ చైర్మెన్ సోమ భరత్ కుమార్ కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు హాజరైన విజయ డైరీ అధికారులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో విజయడెయిరీ ఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.



మంత్రి తలసాన శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం బేగంపేట ఏసీపీ రామలింగరాజు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్

నవతెలంగాణ-ఓయూ

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు శ్రీమోతెశోభన్ రెడ్డితో కలిసి యూసుఫ్‌గూడాలోని కోట్ల విజయా భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



హామీలను నెరవేర్చే వరకు పోరాటం

- డీహెచ్ శ్రీనివాసరావును అడ్డుకున్న రెండో ఏఎన్ఎంలు
- 100 శాతం గ్రాస్ శాలరీ ప్రకటించాలని డిమాండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్న డీహెచ్ ఏఎన్ఎంలను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సమ్మె విరమణ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రెండో ఏఎన్ఎంల పోరాటం ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, రాష్ట్ర నాయకులు తోట రామాంజనేయులు అన్నారు. కోఠిలోని డీఎంహెచ్ఎస్ ప్రధాన గేటు ముందు శుక్రవారం రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విన్నవించుకోవడానికి వచ్చిన 2500 మంది ఏఎన్ఎంలను అక్రమంగా అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. వాస్తవానికి రెగ్యులరేషన్ కోసం పోరాటం చేస్తే.. అది సాధ్యం కాదని.. గ్రాస్ శాలరీ అయితే పరిశీలన చేస్తామ ని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అందుకోసం కమిటీ వేశారన్నారు. ఆ కమిటీ ఇంతవరకు ఒక్కసారి కూడా సమావేశం కాకపోవడం బాధాకరమన్నారు. 100శాతం గ్రాస్ శాలరీ జీవో వచ్చేవరకు పోరాటం ఆగేదిలేదని, ప్రభుత్వ పెద్దలు ఈ విషయంపై వీలైనంత త్వరగా జీఓ విడుదల చేయాలని కోరారు. ప్రధాన గేటు వద్ద ఏఎన్ఎంలు డీహెచ్ డాక్టర్ శ్రీనివాసరావును అడ్డుకున్నారు. దీంతో ఆయన ఏఎన్ఎంల వద్దకు వచ్చి.. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ధర్నా చేస్తున్న తెలం గాణా రాష్ట్ర రెండో ఏఎన్ఎంల యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు బడేటి వనజ, ప్రధాన కార్యదర్శి బోయిని శ్యామల, ఉపా ధ్యక్షులు తన్వీర్ సుల్తానా, డి.జ్యోతి, కార్యదర్శి కె.పద్మ, రత్నకుమారి, కోశాధికారి జె.పద్మ, రాష్ట్ర నాయకురాళ్ళు గాండ్ల మధురిమా, సంధ్యారాణి, కృష్ణవేణి, రాజేశ్వరి వందలాది మంది ఏఎన్ఎంలను సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.



అంగన్వాడీ టీచర్ మరణానికి కారణమైన సీ.డీ.పీపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్స్, ఆయాలపై ప్రాజెక్టు అధికారి సీడీపీఓ సునందపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పద్మారావునగర్‌లో సీడీపీఓ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్షులు కుమార స్వామి మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులపై అధికారుల వేధింపులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశాడు. అంగన్వాడి ఉదోగులపై అసభ్యకరంగా మాట్లాడటం తదగదన్నారు. వేధింపులను అపకపోతే ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళుతామని హెచ్చరించారు. అనంతరం నగర ఉపాధ్యక్షులు అజయ్ బాబు మాట్లాడుతూ సీడీపీఓ టీచర్‌లను ఆయాలను వేధిస్తుంటే ఉన్నత అధికారులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారుల వేధింపులకు అనేక మంది ఇబ్బందులకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ యూనియన్ (సీఐటీయూ) నగర నాయకులు టీ.మహేందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రాజెక్టు సీడీపీఓపై చర్యలు తీసుకోవాలన్నారు. సీడీపీఓ సూపర్‌వైజర్ పెట్టిన వేధింపుల వలన నిర్మల టీచర్ మరణించిందని ఆరోపించారు. ఆమె మరణించిన అనంతరం వారి కుటుంబసభ్యులు బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో ఓ లేటర్ లభించిందన్నారు. అందులో 'నేను వేధింపులను భరించలేక పోతున్నానని' తన సహస్త్రాలతో రాసిన లేఖలో ఉందని మృతురాలి పిల్లలు చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే ప్రాంతంలలో ఏడేండ్లుగా పనిచేస్తున్న సీడీపీఓను ఎందుకు బదిలీ చేయలేదన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చెయ్యకుండా ఉన్నవారిపై పని భారాన్ని పెంచటామెంటని ప్రశ్నించారు. వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిర్మల టీచర్ మారణానికి కారణమైన సీడీపీఓ, సూపర్‌వైజర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సమ్మ ఈశ్వరి, జీవనేశ్వరి, రుదా, లలితతోపాటు తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
మేడ్చల్-ఉప్పల్
శనివారం | అక్టోబర్ 07, 2023 | www.navatelangana.com

భరత్‌నగర్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ భరత్ నగర్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. శుక్రవారం భరత్ నగర్‌లో 240 మీటర్ల రోడ్డు పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనతరం మాట్లాడుతూ..రాబోయే రోజుల్లో మిగిలిన 2 రోడ్లను కూడా ఆధునికరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ స్వరూప, సిబ్బంది, కాంట్రాక్టర్, నాయకులు బాల్ రెడ్డి, ప్రభుగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, ధనుంజయ గౌడ్, రాజుగౌడ్, కొమ్ము సురేష్, నహీమ్, శ్రీనివాస్ నాయక్, నవీన్, సుజాత, నవీన్ కుమార్, శివ, వెంకట్‌రెడ్డి, సుల్తానా, బాలమణి, రాములమ్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రి మల్లారెడ్డికి వినతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధి కిష్టాపూర్ 4వ వార్డులోని అర్చన కాలనీ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మంత్రి చామకూర మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నిధులు మంజూరు చేయించి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ గణేష్ తెలిపారు. కార్యక్రమంలో అర్చన కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాములు, కోశాధికారి మన్మథరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమాన్లు, అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, కమలాకర్ రెడ్డి, అశోక్, విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ గౌడ్, గంగయ్య, భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

రూ.1.27 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఉప్పల్ ఉమ్మెల్యే సుభాష్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్‌లో రూ.1.27లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్‌శేఖర్‌తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష రెడ్డి శంకుస్థాపన చేశారు. నాచారంలోని భవానీ నగర్‌లో రూ.94 లక్షలతో రీ మోడలింగ్, 2 వెంట్ బాక్స్ కల్వర్టు పనులు, రాఘవేంద్ర నగర్‌లో రూ.33లక్షలతో రిమూవల్ ఆఫ్ వాటర్ స్టాగ్నేషన్ బై లేయింగ్ ఆఫ్ 450 ఎంఎంఆర్‌సీసీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాప్రా మున్సిపల్ సర్కిల్ డీఈ రూప, ఏఈ లింగారావు, బీఆర్ఎస్ నాయకులు శాంతి సాయిజన్‌శేఖర్, మేకల ముత్యంరెడ్డి, అంజి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, భూపాల్‌రెడ్డి, మారయ్య, అశ్వథామరెడ్డి, బుచ్చన్నగౌడ్, విఠల్‌యాదవ్, రాజశేఖర్, ప్రీతిరెడ్డి, రాజు, నవీన్, భాను తదితరలున్నారు.

మురుగు రహితంగా తీర్చిదిద్దుతాం



- జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్‌ను మురుగు రహిత నగరంగా తీర్చిదిద్దుతు న్నా మని మేయర్ మేకల కావ్య అన్నా రు. శుక్రవారం కార్పొరేషన్ లోని 15వ డివిజన్ ఆనంద నగర్ కాలనీ లోని మున్సిపల్ నిధులు రూ.10 లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనుల ను ప్రారంభించా రు. ఈ సందర్భం గా మేయర్ మేకల కావ్య మాట్లాడు తూ.. బీఆర్ ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నా యన్నారు. రూ.120 కోట్లకు పైగా నిధులతో కార్పొరేషన్ ప్రగతి పనులతో పూర్తిగా రూపు రేఖలు మారిపోయాయంటే ఈ ఘనత మంత్రి మల్లారెడ్డికే దక్కు తుందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొ న్నారు. అనంతరం బతుకమ్మ చీరల ను పంపిణీ చేశారు. కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు నాగభూష ణం, కాలనీవాసులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.10వేల సాయం



నవతెలంగాణ-కాప్రా

బీజేఆర్ కాలనీ జమ్మిగడ్డలో ఉండే విజయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీజేఆర్ కాలనీ నాయకులకు విషయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాలతో మృతురాలి కుటుంబానికి మైపాల్‌రెడ్డి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామారావు, లక్ష్మీనారాయణ, శోభారెడ్డి, శ్రీనివాస్, భూపతిరెడ్డి, ఆనంద్‌చారి, రాజన్న, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పత్రిక స్వేచ్ఛపై కేంద్ర ప్రభుత్వ దాడిని ఖండించండి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి



నవతెలంగాణ-కాప్రా

పత్రిక స్వేచ్ఛపై కేంద్ర ప్రభుత్వ దాడిని ఖండించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ వైఖరిని ఖండించాలన్నారు. న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై అందులో పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడులకు పాల్పడడం సిగ్గు చేట్టన్నారు. కేంద్రం భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తుందని మండిపడ్డారు. ఈ దాడిని ఎస్ఎఫ్ఐ జిల్లా, రాష్ట్ర కమిటీలు తీవ్రగా ఖండిస్తున్నాయని చెప్పారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య సంస్థలు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రజా వ్యతిరేక చర్యలను ఇప్పటికైనా మానుకోవాలని హెచ్చరించారు. లేనియెడల వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, మనోజ్, జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు భగత్, కార్తీక్,

ప్రభుత్వ భూముల్లో ఆక్రమ నిర్మాణాలు



- చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

నతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 130, 132లో సుమారు ఒక ఎకరం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా రెవెన్యూ అధికారులు నిద్ర మత్తు వీడడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమాలను అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. 80 గజాలుగా లేఔట్ చేసి గజం రూ.20వేల చొప్పున అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారని తెలిపారు. అధికారులు ముడుపుల మత్తులో తూగుతూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు పేర్కొన్నారు.

అల్పాహార పథకంతో భావితరాల ఆరోగ్యం

- ఉప్పల్ ఎమ్మెల్యే బేతి శుభాష్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

బంగారు తెలంగాణలో భావితరాలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో అల్పాహార పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి శుభాష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చిల్కానగర్ డివిజన్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అల్పాహార పథకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అల్పాహారం (సీఎం బ్రేక్ ఫాస్ట్) కార్యక్రమాన్ని ప్రారంభించి న ఎమ్మెల్యే విద్యార్థులతో కూర్చొని అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణంలో పేద విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్ పంపిణీ చేశారని గుర్తు చేశారు. పేద విద్యార్థులకు చదువు కోసం ఉదయాన్నే విద్యార్థులు కడుపు నింపాలని గొప్ప సంకల్పంతో అల్పాహార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ పథకం పేద విద్యార్థులకు ఒక వరం లాంటిదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 27,147 స్కూల్లో దాదాపు 23 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఉప్పల్ ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డి, ఎంఈవో శశిధర్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆది నారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జెండా ఊపి ప్రారంభించిన హెూం మంత్రి

నవతెలంగాణ-ఉప్పల్

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివద్ధితోపాటు విద్యార్థులకు పోష్టికాహార లోపం నివారించేందుకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభించినట్టు రాష్ట్ర హెూం శాఖ మంత్రి మొహమ్మద్ మహమూద్ అలీ అన్నారు. ముఖ్యమంత్రి. అల్పాహార (సీఎం బ్రేక్ ఫస్ట్) కార్యక్రమం సందర్భంగా శుక్రవారం ఉప్పల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద అల్పాహార వెహికల్ లను హెూమ్ మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూమ్ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తమిళనాడులో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకే అల్పాహారం అందిస్తున్నారని, కానీ మన ముఖ్యమంత్రి ఒకట తరగతి నుండి 10వ తరగతి వరకు అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంజీ కమిషనర్ రోనాల్డ్ రోస్, జోనల్ కమిషనర్ పంకజ తదితరులు పాల్గొన్నారు.



సబితమ్మా.. కార్మికుల గోడు పట్టించుకో..



నవతెలంగాణ-మేడ్చల్

గత ఏనిమిది రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన దీక్షలు చేస్తున్న అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మోకాళ్లపై నిలబడి విద్యా శాఖ మంత్రి సబితమ్మా..మాగోడు పట్టించుకోవమ్మా.. అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు మెనూ చార్జీలు పెంచాలన్నారు. కనీస వేతనం రూ. 18 వేలు, ప్రభుత్వమే గుడ్లు సరఫరా చేయాలన్నారు. నాణ్యమైన కాటన్ చీరలు, ఈఎస్ఐ, పీఎఫ్, గుర్తింపు కార్డుల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉండే ప్రభుత్వ స్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద పిల్లలకు వంట చేసి పెడుతూ ఎన్నో ఏండ్లుగా సేవలు చేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐటీయూ యూనియన్ ద్వారా చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత, మండల నాయకులు విజయ, శ్యామల, నర్సమ్మ, పద్మ, భాగ్యమ్మ లక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రావల్ కోల్ ముదిరాజ్ సంఘం వినాయకుడి నిమజ్జనం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో ముదిరాజ్ సంఘంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. 40 ఏండ్ల నుంచి వినాయకుడిని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాకులు తెలిపారు. వినాయకుడి లడ్డును సుక్క బాలరాజు రూ.68వేలకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిట్ల శ్రావణ, సుక్క నరేష్, పిట్ల సుధాకర్, సుక్క ప్రసాద్, సుక్క రాజు, పిట్ల సంతోష్, సుక్క శ్రీను, సుక్క జైరామ్, పిట్ల కిరణ్, ఏనబోయిన సంజీవ, బాబు, గంగదారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

నోడల్ అధికారులు
బాధ్యతగా వ్యవహరించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో జిల్లాలోని నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని, ఎప్పటికప్పుడు ఎన్నికను అంశాలను తెలపాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో నోడల్ అధికారులు బాధ్యతగా ఉండాలన్నారు. నోడల్ అధికారులకు అప్పగించిన పనులు ఎంత వరకు వచ్చాయి? ఏఏ స్థాయిలో ఉన్నాయనే వివరాలను తెలుసుకున్నారు. నోడల్ అధికారులకు కలెక్టర్ వారి విధులపై దిశానిర్దేశం చేశారు. అన్ని విషయాల్లో నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు.

శిక్షణ పొందిన అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలి

అసెంబ్లీ ఎన్నికలకు శిక్షణ పొందిన అధికారులు ఎన్నికలు సక్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణా తెలిపిన నిబంధనలు పాటించాలని మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అసెంబ్లీ ఎన్నికలకు ప్రత్యేక శిక్షణ పొందిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ, ఎస్ఎస్‌టీ, ఎంసీసీ జట్ల టీమ్ హెడ్, అసిస్టెంట్ ఎక్స్‌అబ్జర్వర్లు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు అందరూ నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఒకటికి పదిమార్లు ప్రచారం నుంచి మొదలుకుని ఎన్నికల కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, కౌంటింగ్, ప్రచారం, ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. శిక్షణ పొందిన వారికి అవగాహన కలిగి ఉంటేనే ప్రశాంతంగా జరుగుతాయ న్నారు.ఈ సమయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దష్టికి తీసుకురావాలని చెప్పారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పెరిగిన ఓటర్లు

రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారులు, బూత్ లెవల్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టడంతో జిల్లాలో ఓటర్ల సంఖ్య పెరిగిందని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఓటరు తుది జాబితాను ఈనెల 4వ తేదీన ప్రకటించామని, 5వ తేదీన అందుకు సంబంధించిన ప్రతులను రాజకీయ పార్టీలకు పంపినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, తదితర సమస్యలను కలెక్టర్ తీసుకురాగా.. అందుకు కలెక్టర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇబ్బందులు ఉంటే పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి వాటిని పరిష్కరిస్తారని చెప్పారు.

'సొంత జనరేటివ్ ఏఐ మోడల్ నిర్మాణం అంశం' పై సెమినార్



నవతెలంగాణ-ఘట్కేసర్

మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉన్న అనురాగ్ యూనివర్సిటీలో శుక్రవారం నెస్ట్ వేవ్ ఐఎన్టీఈ అనుసంధానంతో కృతిమ విభాగం (మీ సొంత జనరేటివ్ ఏఐ మోడల్‌ను నిర్మించడం ఎలా అనే అంశం)పై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన ఢిల్లీ ఐఐటీ ఏఐ నిపుణులు త్రివిక్రం మాట్లాడుతూ జనరేటివ్ ఏఐ మోడల్‌ను ఎలా నిర్మించాలో వివరించారు. కార్యక్రమంలో కృత్రిమ విభాగం హెచ్‌ఐడి డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, సంచాలకులు నరళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో
ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ- శామీర్‌పేట్

తూంకుంట మున్సిపాలిటీ దేవరయంజల్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద గురువారం 16వ వార్డు కౌన్సిలర్ ఇడంబోయిన ఉమాశ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిట ల్ వారు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇందులో 200 మంది పరీక్షలు చేయించు కున్నారు. కార్యక్రమంలో డాక్టర్లు పూజ, దీక్షిత, ఆదీత్య, భీషేర్, మార్కె టింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, సత్యనారాయణ, అశోక్, రాజు పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జిను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని, భరత్ నగర్ కాలనీ నుండి భవాని నగర్‌కు, జాతీయరహ దారి పై రూ. 2 కోట్ల 90 లక్షల నిధులతో, నూతనంగా నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని, కూకట్‌పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంచి బిక్షపతి, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీను, మార్కెట్ కమిటీ చైర్మెన్ కుతడి రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో, శుక్రవారం 21 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 9 లక్షల 99 వేల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ రావాలంటే ఎన్నో కష్టాలు పడి తెచ్చుకోవాల్సి వచ్చేదని కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, నిరుపేదలకు నేనున్నానంటూ త్వరితగతిన మంజూరు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఎంతో మానవీయ కోణంలో ఆలోచించి సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి



- సీపీఐ,సీపీఐ(ఎం) కార్యదర్శులు ఉమా మహేష్, కీలుకానీ లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గత 16 నెలల నుండి సూపర్ మాక్స్ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా,ఎటువంటి నోటీసు ఇవ్వకుండా కంపెనీని మూసివేయడం దారుణమని వెంటనే కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికుల ఉద్యమాలు తీవ్రరూపం దాలుస్తాయని శుక్రవారం జీడిమెట్ల డిపో, సూపర్ మాక్స్ కంపెనీ ఎదురుగా నిర్వహించిన ధర్నా సందర్భంగా పాల్గొని సంఘీభావం ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి కార్మికుల నిరసన దీక్ష చేస్తుంటే కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, స్థానిక శాసన సభ్యులు వివేకానంద్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు వచ్చి సంఘీభావం ప్రకటిస్తున్నారు. కానీ వారి సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది అన్నట్టు మారిందని తెలిపారు. కార్మికుల కోసం పని చేస్తున్నామని చెపుతున్న ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు మాత్రం పట్టించుకోవట్లేదన్నారు. కావున ప్రజలు నిజంగా కార్మికుల కోసం, కార్మిక రాజ్యం కోసం ఉద్యమించే పార్టీలను అధికారంలోకి తీసుకివస్తే ఇలాంటి సమస్యలు ఉండవని ప్రజలు ఆలోచించి రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి కార్మిక వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. కార్మిక శ్రేయస్సు కోసం పాటుపడే వారిని గెలిపించాలని కోరారు. సూపర్ మాక్స్ కార్మికుల సమస్య పరిష్కారం కోసం రానున్న రోజుల్లో వివిధ రూపాల్లో పోరాటం కొనసాగించాలని తెలిపారు. దానికి సీపీఐ, సీపీఐ(ఎం)లు అన్నివేళలా మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు స్వామి, దేవదానం, రాము, కనకయ్య, చంద్రమౌళి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కేసీఆర్ ఆశాల ఆకలి గోస వినండి'

- ముఖ్యమంత్రి, మంత్రులకు పనికి తగ్గ పారితోషికం అమలు చేయాలి
- ఆశా వర్కర్లకు పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలి
- ఫిక్స్‌డ్ వేతనంగా రూ.18 వేలు నిర్ణయించాలి
- సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్
- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలపై అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత 32 ఏండ్లుగా రాష్ట్రంలో పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు నేటికీ ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించకపోవడంతో ఆశా వర్కర్లు తీవ్ర అన్యాయానికి గురవుతు న్నారని, ఇప్పటికైనా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశా వర్కర్ల ఆకలి గోస విని వారికి ఫిక్స్‌డ్ వేతనంగా రూ.18 వేలు నిర్ణయించాలని సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ కోరారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఆశా వర్కర్ల సమ్మె 12వ రోజులో భాగంగా వందలాది మంది ఆశా వర్కర్లు శుక్రవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి తమ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం.వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32, మైదాన ప్రాంతంలో గత 18 ఏండ్లుగా పని చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రారంభం నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్ పొంది రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్ లైన్ పని చేయడం, బీపీ, షుగర్స్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారన్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తూ తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారని తెలిపారు. వీటితో పాటు గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని, డబ్ల్యుహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును ప్రకటించిందని, ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశాలకు నేటికీ ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయం చేయకపోవడం అన్యాయమన్నారు. ఆశాల పారితోషికాలను రూ.18,000లకు పెంచి ఫిక్స్ డ్ వేతనంగా నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల జీతాలు ఆకాశాన్ని అంటుతున్న పేద ప్రజల కోసం పని గంటల కన్నా ఎక్కువ సమయం వెచ్చించి పని చేస్తున్న ఆశాలకు మాత్రం అతి తక్కువ వేతనంతో శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షురాలు టి.యాదమ్మ విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఎం.అనిత, కోశాధికారి ఎం.రాణి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను రూ.18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలన్నారు. ఆశాలకు ప్రసూతి సెలవులపై సర్క్యులర్ జారీ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రతి ఆదివారం సెలవు ప్రకటించాలని, ఏఎన్‌సీలు తగ్గాయని కారణంతో పారితోషికాలు తగ్గించి ఇవ్వడం ఆపాలని, మరణించిన ఆశాలకు మట్టి ఖర్చుల కింద రూ.50 వేలు ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించి రూ.5 లక్షలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల నుంచి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలో మహిళా సాధికారత



- మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ మర్రి రాజ శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మల్కాజిగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మహిళా సాధికారతను సాధిస్తున్నారని మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి సాయి గార్డెన్‌లో మల్కాజిగిరి కళంజియా సమైఖ్య మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమఖ్య గ్రూపుల వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని మహిళా బిల్లు కోసం కూడా మద్దతును ప్రకటించడం జరిగిందన్నారు. మహిళలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహిళా శిశు సంక్షేమానికి పౌష్టికాహార కిట్లను గర్భిణీలకు బాలింతలకు అంగన్వాడీల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరుగుతుంద న్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం, రాష్ట్రాలు దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళల కోసం ప్రత్యేకించి అరుంధతి ఆస్పత్రిలో ఉచిత చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరం ఉన్న ప్రతి వారు వినియోగించుకో వాలని హాస్పిటల్‌కి వెళ్లడానికి ప్రతి సోమవారం మల్కాజి నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, రామచందర్, వేణునాయుడు, సత్యనారాయణ, సిద్ధిరాములు, నర్సింగ్, అనిల్ వేలాది మంది మహిళలు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్లను కార్పొరేటర్లకు అందజేసిన మేయర్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణ రావుతో కలిసి క్రీడా ప్రాంగనాలు గల పలు డివిజన్లకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను శుక్రవారం కార్పొరేటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 33 డివిజన్లకు గానూ ప్రస్తుతానికి కొన్ని డివిజన్లకు అందించామని, కొన్ని రోజుల్లో అన్ని డివిజన్లకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, శ్రీరాములు, సురేష్ రెడ్డి, రవికిరణ్, రాజేశ్వరీ చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, యంసుజాత, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ బకాయిలు చెల్లించాలి



- జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

గత తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించడం లేదని, వాటిని వెంటనే చెల్లించాలని, జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం ముందు జీహెచ్ఎంసీ సివిల్ కాంట్రాక్టర్స్ ధర్నాకు దిగారు. నో పేమెంట్, నో వర్క్స్ అని రాసి ఉన్న ప్రకార్డులను పట్టుకొని ధర్నా నిర్వహించారు. అక్టోబర్ ఒకటో తేదీ నుండి కాంట్రాక్టర్స్ అంతా ఎలాంటి పనులు చేయకుండా నిలిపివేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి మూసాపేట్ సర్కిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజు, జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ నగరం సుందరీకరణలో భాగంగా మా కాంట్రాక్టులంతా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓడ్చి, మా వంతు బాధ్యతగా పనిచేస్తున్నందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మాకు మంచి గుణపాఠం చెప్పిందని వారు వాపోయారు. చాలామంది కాంట్రాక్టర్స్ అంతా దిగువ మధ్యతరగతికి చెందిన వారు కావడంతో, వారు పూర్తి చేసిన పనులకు సకాలంలో జీహెచ్ఎంసీ అధికారులు బిల్లులు విడుదల చేయకపోవడంతో ఆర్థికంగా మానసికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో జనవరి 2023 నుండి నేటి వరకు సుమారుగా రూ.1000 కోట్ల పెండింగులో ఉన్నట్లు తెలిపారు. వాటిలో కనీసం 50శాతం అయినా విడుదల చేస్తే కొంతవరకైనా కాంట్రాక్టర్లకు ఊరట నిస్తుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే బకాయిలన్నీ చెల్లిస్తేనే పనులన్నీ తిరిగి కొనసాగిస్తామని, లేనిపక్షంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న యూనియన్లు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం వారు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మురారి, జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ సింగ్, కార్యవర్గ సభ్యులు, శంకర్, గిరిబాబు, ఐలయ్య మల్లేశం, లక్ష్మీకాంత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర జయప్రదం చేయండి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర వాల్ పోస్టర్‌ను దళిత సంఘ నాయకులు శుక్రవారం షాపు నగర్ ఉషోదయ టవర్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన మహా పాదయాత్ర నేడు (అక్టోబర్ 7వ తేదీన) అలంపూర్ నియోజకవర్గం నుండి కొత్తకోట మీదుగా హైదరాబాద్ వరకు మహా పాదయాత్రను చేపట్టబోతున్నారని చెప్పారు. వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని చేస్తున్న ఈ పాదయాత్రకు దళితులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ సీనియర్ నాయకులు డప్పు రామస్వామి, ఆనంద్, జేఏసీ తెలంగాణ ఉద్యమకారులు జెస్సీ పాల్, ఇసురం రమేష్, మాదిగ మట్ట నర్సింలు, అశోక, విజయ్, శ్రీనివాస్, గోపాల్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

మైనంపల్లితోనే నా ప్రయాణం



- పిట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-మల్కాజిగిరి

స్థానిక శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావుతోనే నా ప్రయాణం కొనసాగుతుందని బీఆర్ఎస్ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం మైనంపల్లి నివాసంలో ఆయనను కలుసుకొని తన నిర్ణయాన్ని తెలియజేశారు. శాసనసభ సభ్యుడిగా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశారని, వ్యక్తిగతంగా చాలామందికి సహాయం చేశాడని అన్నారు. ఆయన చేసిన అభివృద్ధి ఈసారి ఎన్నికల్లో మళ్లీ గెలిపిస్తుందని అన్నారు. ఆయన గెలుపుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ నరసాపూర్ ఎక్స్రెస్‌లోని మెయిన్ రోడ్డుపై ఆశా వర్కర్లు వారి సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకొ నిర్వహించారు. 12 రోజులుగా నిరోధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం చర్చలు జరగకపోవడం ప్రజాస్వామ్యంలో చాలా ప్రమాదం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలకు జీతాలు బానే ఉన్నాయి ఏ రాష్ట్రంలో లేవని చెప్పేసి అంటున్నారు. కానీ పక్కనున్న రాష్ట్రం మన నుండి విడిపోయిన రాష్ట్రం ఏపీలో ఫిక్స్ వేతనం రూ.10000 ఇస్తున్నారు. మన రాష్ట్రంలో ఫిక్స్ వేతనం అనేది లేదు. ధనిక రాష్ట్రమని చెప్పుకుంటూ ఆశ వర్కర్లను గురి చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఆశ వర్కర్ల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్యము, సబియా, అనిత, సరళ భాగ్యమా, మంజుల, పుష్ప, మౌనిక ,అపర్ణ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ప్రజా సమస్యల పరిష్కరించి ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. 124వ రోజు ప్రగతి యాత్రలో భాగంగా శుక్రవారం గాజులరామారం డివిజన్ పరిధిలో భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు ఖైసర్ నగర్-64లక్షలు , రావి నారాయణ్ రెడ్డి నగర్- రూ.19.00 లక్షలు, వెంకటేశ్వరా స్వామి టెంపుల్, బాల్లయ్య నగర్- రూ.21.00 లక్షలు, మహాదేవపురం యాషఉవ మీసయ్య చర్చి దెగ్గర - రూ. 58.5 లక్షలు, మహాదేవపురం సాయి బాబా టెంపుల్ - రూ.78.7.00లక్షలు, బాలాజీ లేఔట్ లో రూ.54.7 లక్షలు, శ్రీవేన్ ఎనక్లేవ్‌లో రూ. 35.00 లక్షలు , ఉషోదయ కాలనీ - రూ. 48.00 లక్షలు, చంద్రగిరి కాలనీ - రూ. 225.00 లక్షలు, లెనిన్ నగర్ - రూ. 68.00 లక్షలు, పీఎమ్ రెడ్డి కాలనీలో- రూ. 47.5 లక్షలు, ఇందిరా గాంధీ నగర్‌లో భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి రూ. 62.00 లక్షలు, రోడ మెస్త్రీ నగర్ భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు రూ. 30.00 లక్షల , శ్రీరామ్ నగర్-ఏలో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 10.00 లక్షలు, శ్రీరామ్ నగర్-బి లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు రూ. 10.00 లక్షలు, శ్రీరామ్ నగర్-బి లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 10.00 లక్షలు, ఎన్.టీ.ఆర్ నగర్ - బిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు రూ. 10.00 లక్షలు, ఎస్.సి.బి నగర్‌లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 10.00 లక్షల వ్యయంతో, సూరారం డివిజన్ పరిధిలో శారదా కాలనీ ఎల్గాన్స్ అవెన్యూ ఆవరణలో భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు రూ. 41.5.00 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి(9 కోట్ల 2 లక్షలు) పనులకు స్థానికులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని, బస్తీల, కాలనీల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నాని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, మహిళా నాయకురాళ్లు, కాలనీ, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందివ్వాలన్నదే 'ముఖ్యమంత్రి అల్పాహారం' ముఖ్య ఉద్దేశ్యం

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని తులసి నగర్ లంక లో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జీహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ కోట శ్రీ వస్తావ్ డిప్యూటీ ఈవో విజయలక్ష్మి, కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, ఇ. విజయ్ కుమార్ గౌడ్, బి పద్మ వెంకట్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. పోషకాలతో కూడి అల్పాహారం విద్యార్థులకు అందుతుంది. పిల్లల బ్రేక్ ఫాస్ట్ కోసం పొద్దున 5 గంటలకు లేవాల్సి ఉంటుంది. ఈ పథకం అమలుతో అటు తల్లిదండ్రులకు, ఇటు పిల్లలకు లాభం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీహెచ్ఎంసి సిబ్బంది పలు రాజకీయ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇసుక నెలల్లో పసిడి రాసులు పండించిన శాస్త్రవేత్త స్వామినాథన్

నవతెలంగాణ-ఓయూ

ఇసుక నేలల్లోనూ పసిడి రాసులు పండించవచ్చని నిరూపించిన శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సెక్రటేరియట్ మెంబర్, చెకుముకి మ్యాగజైన్ సంపాదకులు ప్రొఫెసర్ కే సత్యప్రసాద్ అన్నారు. ప్రజలు పస్తులుండే దుస్థితి పోవాలని పరితపించారని చెప్పారు. జన విజ్ఞాన వేదిక హైదరాబాదు నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్ర మహిళా సభ డిగ్రీ కళాశాలలో హరిత విప్లవ ప్రదాత ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర, అధిక దిగుబడులు, మార్కెట్లో సంస్కరణలకు నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహిళా సభ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ రజని, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యారాణి, బోటనీ విభాగాధిపతి డాక్టర్ ప్రమీల, బయోటెక్నాలజీ హెడ్ సంధ్యారాణి, జన విజ్ఞాన వేదిక నగర నాయకులు అల్తాఫ్, సాయి,అధ్యాపకులు విద్యార్థినిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 6
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం- చార్మినార్
శనివారం | అక్టోబర్ 07, 2023 | www.navatelangana.com

పేదలకు ఇంటి స్థలాలివ్వాలని వినతి

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ మండలంలోని పేదలు అద్దె ఇంట్లో ఉంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఇంటి స్థలాలతో పాటు ఇండ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వమే తగిన చొరవ తీసుకునేలా కృషి చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఇల్లు లేని పేదల వివరాలను ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని..అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అంతేకాదు ఇంటి స్థలాలతోపాటు వారికి పట్టాలు కూడా ఇప్పిస్తానని భరోసా ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శివకుమార్, బూరుగుల ప్రభాకర్, జాను, ప్రసాద్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సయ్యద్ అయూబ్



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 10వ వార్డ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సయ్యద్ అయూబ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బడంగ్ పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహారెడ్డిలు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షుడు సామ భాస్కర్ రెడ్డి, 10వ వార్డ్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రియాసత్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



నవతెలంగాణ - సంతోష్ నగర్

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

చంపాపేట్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్బీ నగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ.6 కోట్ల80 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరినగర్ కాలనీ నందు వీ.డీ.సీ.సీ.రోడ్లకు, చంపాపేట్ ఎస్సీ స్మశాన వాటికలో మరమ్మతులు, అభివృద్ధి పనులు (వెయిటింగ్ హాల్, మరుగుదొడ్లు, సీ.సీ.రోడ్లు, కెర్బింగ్ మొదలైనవి) ఫిక్సింగ్ సబ్‌మెర్సిబుల్ పంపు సెట్స్, చంపాపేట్‌లోని కుమ్మరి బస్తి కమ్యూనిటీ హాల్(జి ప్లస్ వన్) నిర్మాణం, కటికొని కుంట యూ.జీ.డి.పైప్ లైన్ పునరుద్ధరణ, నెహ్రూ నగర్ కాలనీ, కటికోనికుంట నందు అంతర్గత లైన్లు, సీ.సీ.రోడ్ల పునరుద్ధరణ, సామ సరస్వతి కాలనీలో సీ.సీ.రోడ్డు పునరుద్ధరణ, న్యూ పద్మానగర్, బైరామల్‌గూడలోని ప్రగతి నగర్, దుర్గా భవానీ నగర్ వద్ద బాగా దెబ్బతిన్న సీ.సీ.రోడ్ల పునరుద్ధరణ, శ్రీనిధి కాలనీ నందు ఎస్.సీ.గ్రేవీ యార్డ్, మాధవ నగర్ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, బైరామల్ గూడా విలేజ్ నందు యూ.జీ.డి.పైప్ లైన్స్ పునరుద్ధరణ, అంబేద్కర్ వాడ నందు యూ.జీ.డి.పైప్ లైన్ పునరుద్ధరణ, సీతారాం నగర్ యూ.జీ.డి.పైప్ లైన్ పునరుద్ధరణ, ప్రగతి నగర్ నందు యూ.జీ.డి. పైప్ లైన్ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చేట్టినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి, ఓరుగంటి వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి, డివిజన్ పరిధిలోని పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'ఐక్య పోరాటాలతోనే భూ సమస్యలు పరిష్కారం'

నవతెలంగాణ - బడంగ్ పేట్

ఐక్య పోరాటాలతోనే భూ సమస్యలు పరిష్కారమవుతాయని రంగారెడ్డి జిల్లా సీపీఐ(ఎం)పార్టీ కార్యదర్శి భాస్కర్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డిలు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ భూ సమస్యల పరిష్కారంపై బాలాపూర్ మండల పార్టీ కార్యదర్శి ఎం.యాదయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పోలీస్ నిర్బంధాలకు భయపడేది లేదన్నారు. భూ సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ పోరాటం ఆగదని హెచ్చరించారు. 70 ఏండ్ల నుంచి గ్రామానికి చెందిన దళితులు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న సర్వే నెంబర్ 119ని ఇటీవల ప్రభుత్వం ధరణిలో కొత్తగా సర్వే నెంబర్‌ను 613గా మార్చి ఖాస్తు కాలంలో దళితుల పేర్లు లేకుండా చేయటం ఏమిటని ప్రశ్నించారు. ఆ భూమి మొదట శివరాజ్ బహదూర్ పేరు మీద నుండి కరిముల్లద్దిన్ గా మార్చుకొని దళితులకు ఆ భూమిని దక్కకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. కరిమొల్లాద్దిన్ పేద దళిత రైతులు సాగుచేస్తున్న భూమిని సాగుచేయకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. భూమిని సాగుచేస్తున్న రైతులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయటం ఆ ప్రజాస్వామికమని మండిపడ్డారు. కరిముల్లాద్దిన్ దళితులకు రూ.3లక్షలు, రూ.5లక్షలు ఇచ్చి కోట్లాది రూపాయలకు ఆ భూమిని అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సాగుచేస్తున్న రైతులను భూమిలోకి రాకుండా పోలీసులు, రౌడీలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి కోసం పార్టీలకు అతీతంగా రైతులందరూ కలసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కొన్ని సంత్సరాలుగా సాగుచేస్తున్న రైతులకు ప్రభుత్వం కౌలుదారు చట్టం ప్రకారం పట్టా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



మంత్రి సబితమ్మ చొరవ తీసుకోవాలి..

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని..దళితులకు దక్కాల్సిన భూములను వారికే ఇప్పించాలని కోరారు. అదేవిధంగా స్థానిక బీజేపీ రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, మేయర్ పారిజాత నర్సింహారెడ్డిలు రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దళితులకు భూములు దక్కేవిధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. రానున్న కాలంలో భూ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం 119 భూ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గా అంకంగారి శశిపాల్ గౌడ్, మరి కొంత మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు జగదీశ్వర్, రైతులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోను ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు



నవతెలంగాణ - హయత్‌నగర్

తెలంగాణ ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫొటో టెక్‌లో రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని కేబీ ర్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోను శుక్రవారం గీత కార్మిక సంక్షేమ శాఖ చైర్మన్ పల్లె రవికుమార్ తో కలిసి రాజ్యసభ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, ఫొటో టెక్ అధినేత అభిమన్యు రెడ్డి, సౌత్ ఇండియా అధ్యక్షుడు పరమేష్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు నగేష్, గోవా అధ్యక్షుడు ఆస్కార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరేందర్, రాష్ట్ర కోశాధికారి శైలెందేర్, రాష్ట్ర కుటుంబ భరోసా ఇంచార్జి నాగరాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయమాధురి, రాష్ట్ర మహిళా కార్యదర్శి తులసి, రాష్ట్ర కోశాధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్‌లో వడ్డెర ఓబన్న వర్ధంతి



నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్‌లో వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 176 వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై ఓబన్న చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్‌లు మాట్లాడుతూ..వడ్డెర ఓబన్న స్వాతంత్ర్యం పోరాటంలో గెరిల్లా యుద్ధం చేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా బ్రిటీష్ వారి కాలంలో రాయలసీమ ప్రాంతంలో పాలేగాళ్ల పోరాటంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. సైరా నర్సింహా రెడ్డికి సర్వసైన్యాధక్ష్యులుగా ఉండి.. బ్రిటిష్ వారి పై వీరోచిత పోరాటం చేశారని తెలిపారు. రాయలసీమ ప్రాంతాల్లో కరువు విలయతాండవం చేస్తున్న సమయంలో ప్రజలు పన్నులు కట్ట లేని పరిస్థితుల్లో...ప్రజలకు అండగా ఉంటూ బ్రిటీష్ ప్రభుత్వం పై గెరిల్లా యుద్ధం చేశారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో.. వడ్డెర వృత్తిదారులు ఐక్య పోరాటాల ద్వారానే వడ్డెర వృత్తిదారుల హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం తుర్కయాంజాల్ అధ్యక్షులు నర్ర పాండు, నాయకులు పల్లపు ఆంజనేయులు, పందిగోట్టి ఎల్లయ్య, గండికోట సత్యం, వరికుప్పల రాంబాబు, నర్ర శ్రీధర్, వేముల మల్లేష్, బోదాసు తిరుపతయ్య, వరికుప్పల నర్సింహ, వరికుప్పల వేంకటేష్, బోదాసు నగేష్, గండికోట కృష్ణ, బైముతుకుల్ల శ్రీనివాస్, నర్ర భిక్షపతి, ఇరుగదిండ్ల నర్సింహ, నర్ర రాములు, కొత్తగూడెం సత్తయ్య, గుండ్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంచిరెడ్డి



నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 11, 12,14,19,23 వార్డులలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీలో దాదాపు రూ.3కోట్ల 07 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులలో రాజీపడే ప్రశక్తే లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎవరెన్నీ అవరోధాలు సృష్టించినా అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, కౌన్సిలర్లు కళ్యాణ్ నాయక్, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, రొక్కం చంద్ర శేఖర్ రెడ్డి, చెవుల దశరథ, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, పోలిశెట్టి ప్రేమ్ కుమార్, రొక్కం ప్రభాకర్ రెడ్డి, కందాడ సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో 11 సెంటర్ల ద్వారా శుక్రవారం కార్పొరేటర్ బి.సుజాతా నాయక్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అర్హులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌ను మరోసారి సీఎంగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, భారత రాష్ట్ర సమితి నాయకులు రామచంద్రనాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మహేశ్వరం అభివృద్ధికి మంత్రి కృషి : కార్తీక్ రెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని వార్డుల అభివృద్ధికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ సుల్తాన్‌పూర్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 70 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు చేసిందేమీలేదన్నారు. దేశ ప్రధాని మోడీ నియంతగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో ప్రధాని మోడీ ఆమ్ ఆద్మీ పార్టీ మీద విమర్శలు చేశారు.. అరవింద్ కేజ్రీవాల్ అవినీతి పరుడని, అతను జైలుకు పోతాడని అన్నారని ఆరోపించారు. కానీ చివరికి ఆమ్ ఆద్మీ పార్టీ 90% ఓట్లతో అధికారం చేజిక్కించుకున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ అధిక మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జల్‌పల్లి మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్కులోని ఫుట్ పాత్ ధ్వంసం...



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలో ఉన్న ఇంజనీర్స్ కాలనీ లోని పార్కులో పెరిగిన గడ్డిని కట్ చేయకుండా పార్కులో కట్టిన ఫుట్‌పాత్‌ను జీహెచ్ ఎంసీ సిబ్బంది ధ్వంసం చేయడంతో అక్కడి కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన గడ్డిని కట్ చేయకపోవడం, చెట్లకు నీళ్లు పోయకపోవడం, పార్కును పరిశుభ్రంగా ఉంచడంలో జీహెచ్ఎంసీ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని పార్కుకు వచ్చే వాకర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్ పాత్‌ను ఎందుకు ధ్వంసం చేయాల్సి వచ్చిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ పని చేసిన వారి పై ఉన్నతాధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

'పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి'





నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడం గ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల లోని పరిసరాలను శుభ్రం చేయించాలని బాలాపూర్ మండల సీపీఐ కార్యదర్శి ఎం.నరేందర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కమిషనర్ సుమన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా పాఠశాల ఆవరణంలో డ్రైనేజీ సౌకర్యం లేదన్నారు. దీంతో మురుగు నీరు ప్రవహిస్తోందన్నారు. ఈగలు, దోమలకు నిలయంగా మారిందని తెలిపారు. దీంతో విద్యార్థులు అనేక రోగాల భారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పదించి..వెంటనే డ్రైనేజీ మరమ్మతులు చేపట్టాలని కోరారు.

సరూర్ నగర్ హత్య కేసులో జీవిత ఖైదు



నవతెలంగాణ - చైతన్యపురి

- వివరాలు వెల్లడించిన డీసీపీ సాయి శ్రీ

హైదరాబాద్ సరూర్ నగర్‌లో సంచలనం సృష్టించిన నాగరాజు హత్య కేసులో రంగారెడ్డి కోర్టు నిందితులకు జీవిత ఖైదు విధించింది. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ వివరాలు వెల్లడించారు. ఆశీన్ సుల్తానా, నాగరాజు ఐదేళ్లుగా ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. మతాంతర వివాహం చేసుకున్నాడనే కారణంతో గత ఏడాది మే 4న సరూర్‌నగర్‌లో నడిరోడ్డుపై యువతి సోదరుడు సయ్యద్ ముబీన్ అహ్మద్, మహమ్మద్ మసూద్ అహ్మద్ (అమ్మాయి బావ)లు చంపేశారు. వారికి జీవిత ఖైదుతో పాటు 3000 రూపాయలను కోర్టు ఫైన్ వేసిందని తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారానే ఈ కేసును త్వరగా పూర్తి చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ ఏసీపీ జానకి రెడ్డి, ఏసీపీ శ్రీధర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, సబ్ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

న్యాయమూర్తి రాంప్రసాద్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి రాంప్రసాద్‌ను శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. మతాంతర వివాహం చేసుకొని హత్యకు గురైన బిల్లిపురం నాగరాజు కేసులో నిందితునికి 'రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ కేసులో కీలకపాత్ర పోషించిన బత్తుల రాంప్రసాద్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ..శాలువాలతో ఘనంగా సత్కరించారు. తర్వాత అప్పటి ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్ రెడ్డి కి కూడా గౌరవప్రదంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు బత్తుల రాంప్రసాద్, బోయిని ఎల్లేష్ మాదిగ, మండల్ లెవెల్ విజిలెన్స్ కమిటీ సభ్యులు ఆడపు లక్ష్మణ్ పాల్గొన్నారు.

'ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం'



నవతెలంగాణ - తుర్కయాంజల్

ప్రజలందరికీ ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ..అందుకు అనుగుణంగానే బస్తీ దవాఖానలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని కోహెడ లో బస్తీ దవాఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పట్టణాల్లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పేద ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, మున్సిపల్ డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్లు సిద్దాల జ్యోతి జంగయ్య, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ ఓ ధరణి కుమార్, మెడికల్ అధికారి లక్ష్మీ స్వాతి, దవాఖాన ఇంచార్జి వినోద్ కుమార్, సూపర్‌వైజర్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఐదుగురు అరెస్ట్

నవతెలంగాణ- నాగోల్

ధూల్‌పేట్ నుండి నాగోల్‌కు గంజాయిని తరలిస్తున్న ఐదుగురిని శుక్రవారం నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మలక్‌పేట్‌కు చెందిన మహమ్మద్ అబ్దుల్ సలాం, నాగోల్ దర్గా గల్లికి చెందిన సయ్యద్ షావలి,షేక్ సాదిక్, ఎస్ జానీ, షేక్ ముస్తఫాలు.. ధూల్‌పేట్‌లో గుర్తు తెలియని వ్యక్తి దగ్గర రూ.2000లకు 100 గ్రాముల చొప్పున గంజాయిని కొనుగోలు చేశారు. దానిని నాగోల్ ప్రాంతంలో విక్రహిస్తున్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే అక్కడికి చేరుకొని వారిని పట్టుకుని, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు ఆ ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



నవతెలంగాణ- నాగోల్

- కార్పొరేటర్ అరుణా సురేంద్రనాథ్ యాదవ్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిం చాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ అన్నారు. నాగోలు డివిజన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాల్యం నుండే చదువుతోపాటు ఆటలపై కూడా ఆసక్తిని కనబర్చితే..మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. పిల్లలు క్రీడల్లో పాల్గొనడం ద్వారా సామాజిక స్పృహను పెంపొందించుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కిలోపు నిర్వాహకులు వెంకటరెడ్డి, అనిల్, బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు సురేంద్రనాథ్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, ప్రభాకర్ గౌడ్, శివకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
మేడ్చల్-ఉప్పల్
శనివారం | అక్టోబర్ 07 . 2023 | www.navatelangana.com

సీఎం కేసీఆర్ అవినీతి పాలనకు స్వస్తి చెప్పాలి

- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



నవతెలంగాణ-ఘటకేసర్

సీఎం కేసీఆర్ అవినీతి పాలనకు స్వస్తి చెప్పాలని, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. ఘట్కేసర్ మండలం, అవుషాపూర్ విజ్ఞాన భారతీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన బీజేపీ రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నడ్డాకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కను నాటారు. మహిళా బిల్లు ఆమోదం పొందినందుకు మహిళలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ పాలనను అంతం చేయడానికి బీజేపీ కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం చేయాలని సూచించారు. అవినీతి పార్టీలతో తాము ఎప్పుడూ జతకట్టబోమన్నారు. దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమౌతుందని, ప్రధాని నరేంద్రమోదీ దేశాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బీజేపీ పనిచేస్తుందన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ పథకం కింద దేశంలో 80 కోట్ల మందికి రేషన్ అందిస్తున్నారని చెప్పారు. తెలంగాణలో రెండు కోట్ల మందికి రేషన్ వస్తుందని తెలిపారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో గత ఐదేళ్ల నుంచి పదమూడున్నర కోట్ల మంది దరిద్రరేఖ నుంచి ఎరువకు వచ్చారని ఐఎంఎస్(ఇంటర్‌నేషనల్ మానిటరింగ్ ఫౌండేషన్) చెప్పిందని గుర్తు చేశారు. కుటుంబ పాలనకు స్వస్తి చెప్పాలని అన్నారు. దేశంలో ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబ పాలన చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు. కేంద్రం తొమ్మిదేళ్లలో తెలంగాణకు తొమ్మిది లక్షల కోట్లు ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం ప్రధాని రాష్ట్రానికి వస్తే కనీసం స్వాగతం పలికే తీరిక కేసీఆర్‌కు లేదన్నారు.

యువరాజును రాజును చేయడానికి కేసీఆర్ అన్ని పాచికలు రచిస్తున్నా డని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పాపం పండిందన్నారు. అన్ని రకాలుగా దళితులను సీఎం కేసీఆర్ మోసం చేశారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించాలన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి ప్రకాష్ జవదేకర్, తరుణ్‌చుగ్, ఎంపీ బండి సంజయ్, కె. లక్ష్మన్, డీకే అరుణ, జీఎం. సంతోస్, ఈటల రాజేందర్, జితేందర్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, గౌతంరావు, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

పేద విద్యార్థుల పాలిట అన్నదాత కేసీఆర్

- సీఎం బ్రేక్ ఫాస్ట్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- పాల్గొన్న డీఈవో విజయకుమారి





నవతెలంగాణ-బోడుప్పల్

సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థుల పాలిట అన్నదాతగా నిలిచిపోతారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సర్కారు బడులలో ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని పీర్జాదీగూడ నగర పాలక సంస్థ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్‌రెడ్డి, డీఈవో విజయకుమారి, డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్, కమిషనర్ నమ్య, మేడిపల్లి తహశీల్దారు హసీనా, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న 177 వర్ధంతి

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ నాలుగో డివిజన్ ఇంద్రానగర్ చౌరస్తా వద్ద వడ్డె ఓబన్న 177 వర్ధంతిని ఉప్పల్ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు ఆలకుంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వడ్డే గోపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆలకుంట శ్రీనివాస్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పని చేయాలని అలాగే ఆయన అడుగుజాడల్లో నడవాలని ప్రజలను యువతను కోరారు ఈ కార్యక్రమంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ వడ్డెర సంఘం అధ్యక్షులు జంబు పల్లపు సంపత్ వేముల శ్రీను అరుణ్ తాతల నరసింహా హనుమంతు తిరుపతి వడ్డెర సంగం సభ్యులు పాల్గొన్నారు.



శ్రీ దేవనాథ్ రామానుజ జీయర్ స్వామి ఆశీర్వాదం తీసుకున్న వరకాంతం కళహర్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇటీవలే శబరిమలై దేవస్థానం బోర్డ్, తెలంగాణ నుంచి సలహాదారుడుగా బాధ్యతలు చేపట్టిన వరకాంతం కళహర్‌రెడ్డి తన ఫ్యామిలీ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో తన నివాసంలో శ్రీ శ్రీ దేవనాథ్ రామానుజ జీయర్ స్వామి జీ ఆశీర్వాదం తీసుకున్నారు.

'ముఖ్యమంత్రి అల్పాహార' పథకం ప్రారంభం

- పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో విద్యలో ఏకాగ్రత
- పిల్లలతో కలిసి సహపంక్తి అల్పాహారం స్వీకరించిన కలెక్టర్, ఎమ్మెల్యే



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థు లకు అల్పాహార పథకాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం (బ్రేక్ఫాస్ట్) పథకాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, సీడీఎంఏ పమీలా సత్పతితో కలిసి కలెక్టర్ అమోయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భం గా దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బహుదూర్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పమిలా సత్పతి, కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అల్పా హారం అందిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని 505 ప్రభుత్వ పాఠశాలల్లో 90 వేల మంది విద్యార్థులకు ప్రారంభిస్తున్నామన్నా రు. విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం మెనూ రూపొందించింద న్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ ఈ పథకంతో ఎంతో మంది పేద పిల్లలకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలికారని చెప్పారు. కార్యక్రమంలో దుండిగల్ కమిషనర్ కె.సత్య నారాయణ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

భిన్న భావాల నిలయం వారణాసి

కల్చరల్:

ఆధ్యాత్మిక భావాల వారికి దైవభూమిగా జ్ఞాన ప్రియులకు విజ్ఞాన ప్రదేశంగా పర్యాటకులకు విహార క్షేత్రంగా వారణాసి భిన్న భావాలకు నిలయని ప్రగతిశీల కవి నిఖిలేశ్వర అన్నారు. రవీంద్ర భారతిలోని పైడి జయరాజ్ మినీ థియేటర్‌లో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వినోద్ మామిడాల రచించిన వారణాసి యాత్ర కథనం సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. నిఖిలేశ్వర్ సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. సంపుటిలో వారణాసిలో భక్తుల భావోద్వేగాలుతో పాటు గంగా నదిలో తేలియాడే శవాలు వొడ్డున మంత్రోచ్చారణల మధ్య సామాన్యుల జీవన విధానం వర్ణించారు. నవ తెలంగాణ పూర్వ సంపాదకుడు ఎస్. వీరయ్య మాట్లాడుతూ.. ఒక ప్రాంత సంస్కృతి అక్కడి సామాన్యుల జీవన పరిస్థితులు సాంఘీక ఆచారాలు ఆధారంగా చెప్పవచ్చని అన్నారు. అలా వారణాసి నగరంలో చారిత్రక కట్టడాలు, సంస్కృతిని సోదాహరణంగా రచయిత ఆసక్తికరంగా చెప్పారని వివరించారు. అధ్యక్షత వహించిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఇనంపూడి శ్రీలక్ష్మి మాట్లాడుతూ వినోద్ రచనాశైలి సులభం గా పరిశోధనాత్మకం గా వుందన్నారు. వేదికపై హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షుడు కోయ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | అక్టోబర్ 06,2023 | www.navatelangana.com

టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్‌ల పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో మహిళలకు కుట్టు మిషన్ల ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందించారు. ఖార్డు స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో, మహిళలకు నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణలో భాగంగా, శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందించి, ఎమ్మెల్యే సొంత నిధులతో నియోజకవర్గంలోని 1000 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించి ఉన్నత స్థానానికి వెళ్లాలన్న ఉద్దేశ్యంతో తన వంతు సహాయంగా ఖార్డు సంస్థ వారి ఆధ్వర్యంలో ,శిక్షణ ఇప్పించి ఈ విధంగా కుట్టుమిషన్లు అందిస్తున్నామని, ఇందుకు సహకరిస్తున్న ఖార్డు సంస్థ అధినేత సుమన్ దంపతులను అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సభియ గౌసుద్దిన్, కార్డు సంస్థ అధినేత సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులకు అండగా ఉంటాం



మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కాంగ్రెస్ నాయకులు కోలన్ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులు వారి సమస్యల పరిష్కారం కోసం ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో.. విషయం తెలుసుకున్న పోలీసులు కంపెనీ కార్మిక నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కంపెనీ కార్మికులు జీడిమెట్ల బస్ డిపో వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి అక్కడికి చేరుకొని సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులకు తమ మద్దతును తెలియజేశారు. కార్మికులతో కలిసి రోడ్డుపైనే బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వం, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హక్కులను కేసీఆర్ ప్రభుత్వం కాలరాస్తుందని.. రాష్ట్రంలో నియంత పరిపాలన సాగుతుందని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాలు నిరసన తెలిపితే వారిని ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి... బీఆర్ఎస్ పార్టీ నాయకుల కనుసన్నల్లో పోలీసులు పనిచేస్తురన్నారు. రోజుల తరపడి కంపెనీ కార్మికులు వారికి రావాల్సిన బకాయిల కొరకు దీక్ష చేస్తున్నా ఎమ్మెల్యే వివేకానంద్ ఉలుకు పలుకులేదన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉంటె కార్మికులకు న్యాయం జరగదని.. ఉన్న కంపెనీలు కూడా మూతపడతాయన్నారు అన్నారు. తాము ఎమ్మెల్యే కాగానే సూపర్ మాక్స్ కంపెనీ కార్మికుల సమస్యలు పరిష్కరించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ తాండా-1 లో, పేదల సొంతింటి కల సాకారం చేసిన తెలంగాణ ప్రభుత్వ రథసారథి సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపిన డబుల్ బెడ్ రూమ్ పొందిన లబ్ధిదారులు.
నవతెలంగాణ-దుండిగల్

జెడ్‌పీహెచ్ఎస్‌లో సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకాన్ని, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కూకట్‌పల్లి జోనల్ కమిషర్ మమతతో కలిసి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవీయ కోణంలో ఆలోచించే గొప్ప ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని, ఇప్పటికే నిరుపేద విద్యార్థులైన పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో, సన్నబియ్యం భోజనం పెట్టడమే కాకుండా, నేడు అల్పాహారం అందించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఎంతోమంది నిరుపేద బిడ్డలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారని, వారందరికీ నేనున్నానని భరోసా కల్పిస్తూ అండగా ఉంటున్న మన ముఖ్యమంత్రి లాంటి గొప్ప నాయకుడు మరెక్కడా లేరని కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలన్నీ నిరుపేదలకు మేలు చేకూర్చేవేనని, ఆయన ఆలోచన ముందుగా పేదల కుటుంబం నుంచి మొదలవుతుందని తెలిపారు. కేవలం 10 ఏండ్లలో ప్రతి ఇంటికి సంక్షేమం అందించడమే కాకుండా, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పేరొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఈఓ ఆంజనేయులు, ఉపాధ్యాయులు , మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

కార్మిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి...



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను, సిబ్బంది ,ఉద్యోగుల పర్మినెట్ చేసే వరకు సమ్మె కొనసాగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 11వ తేదీ నుండి జరిగే సమ్మెకు సంబందించిన సమ్మె నోటీసును ఈ మేరకు శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామకృష్ణ రావుకు ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆశ.యాదయ్య అధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 2వ పీఆర్సీ కమీషన్ సిఫారసు చేయబోయే ఐఆర్(మధ్యంతర భృతి) నీ మున్సిపల్ కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులకు కూడా ఇవ్వలని, ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.1000 లు అన్ని కేటగిరీ వారికి అమలు చేయాలని అన్నారు. మన ప్రక్కన రాష్ట్ర అయిన ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్మికులకు 21000 ఇస్తున్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా చెల్లించాలి అని డిమాండు చేశారు. వయస్సు మీరిన కార్మికులను తొలగిస్తే వారి కుటుంబంలో ఒక్కరికీ ఉద్యోగం కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా రూ.10 లక్షలు, వారసులు లేని వారికి రూ.15లక్షలు ఇవ్వలని పేర్కొన్నారు. అలాగే అక్టోబర్ 11వ తేదీ నుండి జరగబోయే సమ్మెను తెలంగాణ రాష్ట్రలో మున్సిపల్ రంగంలో పని చేస్తున్న కార్మికులకు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసే వరకు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కి నిధులు మంజూరు చేసిన శంభీపూర్ రాజు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రభుత్వ విప్, మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సూరారం 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ కోరిక మేరకు న్యూ శివాలయం నగర్‌లో మహిళా భవనానికి రూ.10 లక్షల, కమ్యూనిటీ హాల్‌కు రూ.10 లక్షలు నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు న్యూ శివాలయ నగర్‌లో అభివృద్ధి పనులకు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ స్థానికులతో కలిసి శంకుస్థాపన చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు డివిజన్ మహిళల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేష్ రెడ్డి, నరసింహ రెడ్డి, వెంకటేష్ గౌడ్, 129 డివిజన్ మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, సైనాజ్ బేగం, సుభద్ర, చిట్టి, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం పథకం ప్రారంభోత్సవంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి , హరీష్ రావుతో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు రంజిత్ రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

శనివారం | అక్టోబర్ 07,2023 | www.navatelangana.com

ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోండి : మర్రి



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించు కోవాలని BRS మల్కాజిగిరి శాసనసభ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాను నెలకొల్పిన అరుంధతి హాస్పిటల్ సహకారంతో ప్రత్యేక వైద్య శిబిరం 138 డివిషన్ RTC కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తాను నెలకొల్పిన అరుంధతీ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి వైద్య సేవలు అవసరమైన అరుంధతి హాస్పిటల్‌లో పూర్తిగా ఉచితంగా అందిస్తామని అన్నారు. ఈ సౌకర్యాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బతుకమ్మ వేడుకల పై మేయర్ సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలు నిర్వహణలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో బతుకమ్మ ఘాట్ల వద్ద ఏర్పాట్లు, తగు చర్యలు అదే విధంగా భద్రత వంటి అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, ఎస్ ఎంసీ ఆయా విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ



తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

బతుకమ్మ పండుగ పురస్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆడపడుచులు సంతోషంగా, బతుకమ్మ పండుగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో, ప్రతి సంవత్సరం అందించే బతుకమ్మ పండుగ చీరలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలమేరకు, మహిళా సోదరీమణులకు మూసాపేట్ డివిజన్ జనతా నగర్‌లో, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ వారి వారి పండుగలు ఘనంగా జరుపుకోవడానికి కానుకలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లా గోపాల్, తుకారాం, రాజు, రాము, వీరాచారి, వినోద్, శ్యామల, హరిత, లత, శిరీష తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ...

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ అందజేసిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి పురపాలక సంఘ పరిధిలోని కొంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్, దూలపల్లి జడ్.పి.హెచ్.ఎస్‌లోని యువకులకు కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయము యందు కేసీఆర్ కిట్స్ వాలీ బాల్ (క్రికెట్ కిట్స్) టీ షర్ట్స్ కొంపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్, కమిషనర్ కె.శ్రీహరి, వైస్ చైర్ పర్సన్ రత్లావత్ గంగయ్య నాయక్, మేనేజర్ శ్రీ సి.హెచ్ శ్రీనివాస్ గౌడ్, పలువురు వార్డు



కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ..

- **కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్రంలో సంస్కృతీ సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని వార్డ్ కార్యాలయంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డల సంతోషం కోసం సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించా రన్నారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల్లోని నేతన్నలతో వీటిని తయారు



చేయిస్తున్నారు. బతుకమ్మ పండుగ సమీపిస్తుండటంతో రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు ఈ చీరలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అల్పాహార పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దుండిగల్

ముఖ్యమంత్రి అల్పాహార పథకంలో భాగంగా బహదూర్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆమోగ్ కుమార్, సీడీ ఎం ఏ పమేల సత్పతి, ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై ప్రారంభించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాథమిక పాఠశాల నందు ఉన్నటువంటి 760 మంది పిల్లలకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం కింద ఉదయం ఎనిమిది గంటలకు అల్పాహారం ఇవ్వనున్నారు. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మిగిలిన హై స్కూల్స్ ఎలిమెంటరీ స్కూల్స్ అన్నిటికీ ఈ పథకం వర్తింపజేయనున్నారని, ప్రభుత్వం అందజేసే ఈ పథకాన్ని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ తుడుము పద్మారావు, మున్సిపల్ కమిషనర్ కే సత్యనారా యణ రావు, గండి మైసమ్మ ఎమ్మార్వో



సుచరిత, కుత్బుల్లాపూర్ ఎంఈఓ , కౌన్సిలర్స్ ఎ.సత్యనారాయణ, నర్సిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ టీ నర్సింహులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

అత్యుత్తమ నియోజకవర్గంగా అంబర్‌పేటను తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట



నగరంలోని అత్యుత్తమ నియోజకవర్గంగా అంబర్‌పేట ను తీర్చిదిద్దుతానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని అశోకా నగర్ లో 5.50 లక్షల నిధులతో మంచి నీటి పైప్ లైన్, 5.60 లక్షలతో డ్రైనేజీ పైప్ లైన్ పనులతో పాటుగా 80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు పనులను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అశోకానగర్‌లో ఒకేరోజు 91 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక, గతంలో ఎన్నడూ చూడని విధంగా అత్యధిక నిధులతో అంబర్‌పేట నియోజవర్గంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ, సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు పోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, దామోదర్, ఫసీ, శ్యామ్, శంకర్, సంతోష్, వెంకట్, సర్దార్, ఇసుపుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారంకే ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం

ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ - ముషీరాబాద్

విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని తిన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద విద్యార్థులకు పోషకాహార లోపం ఉండకూడదని నాణ్యమైన భోజనంతోపాటు ఉదయం సమయంలో అల్పాహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. దీనివలన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. పౌష్టికాహారం అందడం వలన విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ పెట్టే అవకాశం ఉందని తెలిపారు.ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలకు తల్లిదండ్రులు చదివించడానికి వెనుకాడే పరిస్థితుల నుంచి నేడు ఎమ్మెల్యే, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి లు ఇతర ప్రజాప్రతినిధుల దగ్గరికి సిఫారసు కోసం వెళ్తున్నారంటే ప్రభుత్వ విద్య ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని అందుకు గాను బడ్జెట్ లో అధిక నిధులు విడుదల చేస్తూ విద్యా ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్ళిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జైసింహ, డివిజన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మన్ ముచ్చకృతి ప్రభాకర్, శివ ముదిరాజ్ శంకర్ ముదిరాజ్ ,దీన్ దయాల్ రెడ్డి,ముషీరాబాద్ ఉప విద్యాధికారి చిరంజీవి, ఏఎంహెచ్ఓ మైత్రేయి, జిహెచ్ఎంసి నరసింహ, రాజేష్, పాల్గొన్నారు.

‘దళిత బంధు పథకంలో మాలలకు తీవ్ర అన్యాయం

రెండవ విడతలో న్యాయం చేయాలి

తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ డిమాండ్

ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన

పలువురు జేఏసీ నాయకుల అరెస్టు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మొదటి విడత దళిత బంధు పథకంలో మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆరోపించింది.జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట మాలల సమస్యలు, డిమాండ్లపై నిరసన ప్రదర్శన నిర్వహించారు.పోలీసులు జేఏసీ నాయకులను అడ్డుకోవడంతో వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.దీంతో పలువురు జేఏసీ నాయకులను అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్, కో-చైర్మన్ గడ్డం సత్యనారాయణ మాట్లాడుతూ రెండవ విడత దళిత బంధు పథకంలో తమకు న్యాయం చేయాలని కోరారు.హైదరాబాద్ నగరంలో మాలల భవనం కోసం 5 ఎకరాల భూమిని కేటాయించి, భవన నిర్మాణానికి రూ.10 కోట్లు కేటాయించాలని, నగరంలో భాగ్యరెడ్డి వర్మ క్యాంస విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, లోయర్ ట్యాంక్ బండ్ లో ఉన్న అంబేద్కర్ భవనాన్ని వెంటనే పునర్నిర్మాణం చేయాలని, దళితులకు వార్షికాదాయం రూ.2 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు.ప్రైవేట్ స్కూళ్లలో 10వ తరగతి లోపు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వాలని, ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం నుంచి 18 శాతానికి పెంచే విధంగా పార్లమెంట్ లో బిల్లు పాసు చేయించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎస్సీ విద్యార్థులకు బి.ఆర్.అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ ను ప్రతి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించాలని, ప్రైవేట్ రంగంలో ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమ న్యాయమైన డిమాండ్లపై పలుమార్లు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జలకు వినతి పత్రాలు అందజేసిన నేటి వరకు ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లోపు తమ డిమాండ్లను నెరవేర్చాలని, లేకపోతే రాష్ట్ర సచివాలయం ముట్టడి, ఇందిరా పార్క్ వద్ద మాలల మహా ధర్నాను చేపట్టనున్నట్లు వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్లు తాళ్లపల్లి రవి, గుడిమల్లే వినోద్ కుమార్, మంత్రి నర్సింహయ్య, బేరా బాల కిషన్, మేక వెంకన్న, కన్వీనర్ నల్లాల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయం

-బిఆర్ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-దూల్‌పేట్, సుల్తాన్ బజార్

గోషామహల్ నియోజకవర్గంలో బిఆరెస్ జెండా ఎగురవేయడం ఖాయమని బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు.పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో శుక్రవారం గోషామహల్ బిఆర్ ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. భారీ ఆత్మీయసమ్మేళనానికి గోషామహల్ నియోజకవర్గ ప్రజలు వేలాదిమంది పాల్గొన్నారు. దుందాం ఆట పాటలతో సభ ప్రాంగణం మార్మోగింది.ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...తాను దళిత వాడాలో బస్తీ నిద్ర చేయడంతో పాటు,పేద విద్యార్థులకు ఉచిత విద్యను ఇలా అనేక సామాజిక కార్యక్రమాలు విజయవంతం అయిన శుభసందర్భంగా ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు. కేవలం హిందుత్వా ఎజెండాతో ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రస్తుత ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. గోషామహల్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరం పెట్టి... రాజాసింగ్ తన స్వంత ఏంజెడాతో కోట్ల రూపాయలు దండుకున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను బలపర్చి మూడవ సారి గెలిపించడానికి ప్రతి ఒక్కరం కృషిచేయాలని కోరారు. గోషామహల్ లో బిఆర్ఎస్ గెలుపుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేసి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయలని అన్నారు.అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన కలసి పనిచేయడానికి అందరం సద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమ్మేళనంలో ప్రతినిధులు గడ్డం సురేష్ యాదవ్, గడ్డం గగన్ యాదవ్, గౌరవ్ యాదవ్, కృష్ణ యాదవ్, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,నియోజకవర్గానికి చెందిన ప్రజలు, విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్య తెలంగాణకు కృషి

ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నది ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శుక్రవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.చిన్నారులతో కలిసి అల్పాహారాన్ని సేవించారు.ఈ సందర్భంగా పేదరికంలో మగ్గుతూ చిన్నారులకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారాన్ని అందించలేని తల్లిదండ్రుల కోసం ముఖ్యమంత్రి సదుద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో సుమారు నాలుగు కోట్ల 48 లక్షల పదివేల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.దసరా కనుక తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే మహిళలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ మోడల్ అధికారి చంద్రకాంత్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి విద్యాధికారి శ్యాముల్ రాజ్,డిప్యూటీ ఇన్స్పెక్టర్ అధికారి శాంత రాథోడ్, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి,ఎస్ఎంఎస్ చైర్మన్ ఈశ్వర్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్‌లోని శ్రీరామ్ నగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహారం కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్‌లు పాల్గొని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం పాఠశాల ప్రారంభానికి ముందు విద్యార్థులకు అల్పహారాన్ని శుక్రవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందించనున్నారు. ప్రజలకే కాదు పిల్లలకు కూడా ప్రాముఖ్యత ఇస్తున్నారని అన్నారు. అనంతరం పిల్లలకు అల్పాహారం వడ్డించి, పిల్లలతో హై స్కూల్ సిబ్బందితో కలిసి అల్పహారం తిని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హై స్కూల్ బి రామలింగయ్య, సౌజన్య డైరెక్టర్ జిహెచ్ఎంసి, డిసి చంద్రశేఖర్ , డిప్యూటీ కమిషనర్ జిహెచ్ఎంసి, హిమబిందు ప్రాజెక్టు ఆఫీసర్, ఎస్ఎంసి చైర్మన్ శ్రీమతి సునీత, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పద్మజా, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రెహమాన్, డివిజన్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, డివిజన్ డైరెక్టర్ సంజీవ ,డివిజన్ నాయకులు నజీర్ , టీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం అర్హత పత్రాలను లబ్ధిదారులకు అందజేత

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ యూసఫ్ గూడ డివిజ న్లోని సవేరా ఫంక్షన్ హాల్ లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అన్ని డివిజన్లోని 1464 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం ద్వారా పొందిన పత్రాన్ని లబ్ధిదారులందరికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. ప్రజల కోసం గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్, కల్యాణలక్ష్మి, షాదిముబారక్, కేసీఆర్ కిట్, ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రాజకుమార్ పటేల్, దేదీప్య రావు, సంగీత యాదవ్, సిఎన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంజీవ, ప్రదీప్, అప్పు ఖాన్, సంతోష్, కృష్ణమోహన్, నాయకులు విజయకుమార్, నజీర్, విజయసింహ, సిరాజ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-బేగంపేట్

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద శుక్రవారం ఘనంగా జరిగాయి. మంత్రి పుట్టినరోజు సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధ్లులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుష్పగుచ్ఛాలను అందజేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారికి అంబర్ పేట కాలేరు వెంకటేష్, విజయ డెయిరీ చైర్మన్ సోమా భరత్ కుమార్ గుప్తా, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రాంచందర్, మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం బూక్యా, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స లర్ రవీందర్ యాదవ్, వాటర్ వర్క్స్ కృష్ణ, శశాంక్, నర్సింగ్ రావు, పలువురు పోలీసు అధికారులు ఉన్నారు. అదేవిధంగా జైన్ సమాజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో మంత్రి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మంత్రికి జైన్ సమాజ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

సర్వమత ప్రార్థనలతో మంత్రికి ఆశీర్వాదం

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా పద్మారావు నగర్ %దీక్ష్మూ% పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వెస్ట్ మారేడ్ పల్లిలోని మంత్రి నివాసం వద్ద జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా జరిగాయి. సర్వమత ప్రార్థనలు నిర్వహించి మంత్రిని ఆశీర్వదించారు. క్రేన్ సాయంతో భారీ పూలమాలను మంత్రికి అలంకరించారు. అనంతరం కేక్ ను కటి చేశారు. ఈ కార్యక్రమంలో %దీక్ష్మూ% బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షులు వెంకటేషన్ రాజు, నాయకులు శైలేందర్, బాబురావు, బాల రాజ్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

పండగ వేళా.. తగ్గని వడ్డీ రేట్లు



- రుణ గ్రహీతలకు నిరాశ
- కీలక రేట్లు యథాథతం
- ఆర్‌బీఐ నిర్ణయం
- వృద్ధి 6.5 శాతమే
- ద్రవ్యోల్బణం 5.4 శాతంగా ఉండొచ్చు : గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడి

న్యూఢిల్లీ : ప్రస్తుత పండగ సీజన్ వేళ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గొచ్చని ఆశపడిన వారికి నిరాశనే ఎదురయ్యింది. 6.5 శాతం గరిష్ట స్థాయికి చేరిన రెపో రేట్లను ఈ దఫా అయినా తగ్గిస్తారని రుణ గ్రహీతలు ఎదురు చూశారు. అందుకు భిన్నంగా ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షా వడ్డీ రేట్లను యథాతథంగా నిర్ణయించింది. మరోవైపు అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుల్లో బుల్లెట్ పేమెంట్ స్కీమ్ కింద బంగారు రుణాలను రెండింతలు పెంచి రూ.4 లక్షలకు చేర్చడం సానుకూలాంశం. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన మూడు రోజుల పాటు సాగిన మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) నిర్ణయాలను శుక్రవారం ఆయన మీడియాకు వెల్లడించారు. రెపో రేటును ఇంతక్రితం స్థాయిలోనే 6.5 శాతంగా నిర్ణయించామన్నారు. ఇందుకు ఎంపీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారన్నారు. రెపో రేటులో మార్పులు చేయకుండా ఉంచడం ఇది నాలుగోసారి. ఆర్‌బీఐ 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి మధ్య వరుసగా వడ్డీ రేట్లను పెంచింది. ఆరు సార్లలో 2.50 బేసిస్ పాయింట్లు లేదా 2.50 శాతం పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో వడ్డీ, వాయిదా చెల్లింపులు ఎక్కువై రుణాలు భారం అయ్యాయి. ఈ క్రమంలోనే అనేక మంది గృహ, వాహన, వ్యక్తిగత రుణ గ్రహీతలు ఇకనైనా వడ్డీ రేట్లలో తగ్గుదల ఉండొచ్చని ఈ దఫా ఆశించారు. "ఎంఎస్ఎఫ్, బ్యాంక్ రేట్ సైతం 6.75 శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. ఎంఎస్ఎఫ్, బ్యాంక్ రేట్ 6.75 శాతం వద్దే కొనసాగింపు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ 6.5 శాతం వృద్ధిని నమోదు చేయవచ్చు. సెప్టెంబర్ 29 నాటికి దేశ విదేశీ మారక నిల్వలు 586.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుతం రిటైల్ ద్రవ్యోల్బణం 6.8 శాతంగా ఉంది. వచ్చే ఏడాదికి 5.2 శాతానికి తగ్గవచ్చని అంచనా. నిత్యావసర వస్తువులు, ఇంధన ధరలు అకస్మాత్తుగా పెరిగితే పరిస్థితులను చక్కదిద్దేందుకు సన్నద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది." అని శక్తికాంత దాస్ తెలిపారు.

"వృద్ధి బలంగానే ఉన్నప్పటికీ.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేటు నిర్ణయాల పరంగా దూకుడును కొనసాగిస్తుండటంతో అంతర్జాతీయంగా కొన్ని అంశాలు ప్రతికూలంగా మారాయి. ద్రవ్యోల్బణాన్ని పరిశీలిస్తునే దాన్ని లక్షిత పరిధిలోకి తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉన్నాము. ద్రవ్యోల్బణ లక్ష్యం నాలుగు శాతమే. కూరగాయలు, వంట గ్యాస్ ధర దిగిరావడంతో సెప్టెంబరులో ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2023- 24లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతంగా ఉండొచ్చని అంచనా. మూడో త్రైమాసికంలో ఆహార పదార్థాల ధరల్లో స్థిరమైన తగ్గుదల నమోదయ్యే సూచనలు లేవు. ప్రస్తుతం 6.8 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం వచ్చే ఏడాదికి 5.2 శాతానికి తగ్గొచ్చు." అని దాస్ అన్నారు. అర్బన్ కోపరేటివ్ బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి బుల్లెట్ రీపేమెంట్ స్కీమ్ కింద ఉన్న రుణ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంచుతూ ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. బుల్లెట్ రీపేమెంట్ స్కీమ్‌లో బంగారంపై తీసుకున్న రుణాలకు వడ్డీ, అసలు ఒకేసారి చెల్లించే సదుపాయం ఉంటుంది. సాధారణంగా బంగారంపై రుణాలకు ప్రతీ నెల వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.

ఆండ్రాయిడ్, ఐఓఎస్లపై 'టూన్సూత్ర' వెబూన్ యాక్సెస్

నవతెలంగాణ- హైదరాబాద్

టూన్సూత్ర దేశంలోనే అతిపెద్ద వెబ్టూన్ యాప్ ను ప్రారంభించింది. దీనిని భారతీయ వినియోగదారులందరూ ఆండ్రాయిడ్, ఐఓఎస్లపై యాక్సెస్ చేయవచ్చు, ఆస్వాదించవచ్చు. వెబ్టూన్ ప్లాట్ఫారమ్లు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందుతున్నాయి. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 60 బిలియన్ డాలర్లకు ఇది వృద్ధి చెందుతుందని అంచనా. దేశంలోని ప్రముఖ ఒరిజినల్ క్యారెక్టర్ ఎంటర్టైన్మెంట్ కంపెనీ గ్రాఫిక్ ఇండియా నుండి డిజిటల్ మీడియా స్టార్టప్ గత సంవత్సరం ప్రారంభమైంది. భారతీయ వెబ్‌రీన్ మార్కెట్కు ఈ అవకాశం అందించే సమయాన్ని, సామర్థ్యాన్ని ధృవీకరిస్తూ, సోనీ ఇన్నోవేషన్ ఫండ్ ఇటీవల టూనసూత్రలో పెట్టుబడిదారుగా మారింది. టూన్సూత్ర యాప్ ద్వారా, కామిక్ అభిమానులు స్టోరీలను హిందీ, తమిళం, తెలుగు, ఆంగ్ల భాషల్లో చదవగలిగే ఫార్మాట్లో చూడవచ్చు. బెంగాలీ, మరాఠీ, మలయాళం, కన్నడ భాషలలో కూడా కంటెంట్ త్వరలో అందుబాటులో ఉంటుంది.

ఎంజి మోటార్ శతాబ్ది ఉత్సవలో భాగంగా పండుగ ఆఫర్స్

నవతెలంగాణ- హైదరాబాద్

బ్రిటీష్ ఆటోమొబైల్ బ్రాండ్ అయిన ఎంజి మోటార్, 100 సంవత్సరాల గొప్ప వారసత్వాన్ని కలిగి ఉంది. తన శతాబ్ది ఉత్సవాల కింద, కంపెనీ అనేక రకాల కస్టమర్ ప్రయోజనాలు, ఆఫర్‌లను కూడా పరిచయం చేసింది. ఎంజి ఇటీవల భారతదేశపు మొట్టమొదటి ఇంటర్నెట్ ఎస్యువి(ఎస్‌ఐవి) ఎంజి హెక్టర్ కోసం పరిమిత-సమయ ప్రత్యేక వార్షికోత్సవ ధరలను ప్రకటించింది. పెట్రోల్ వేరియంట్ ఇప్పుడు ఆకర్షణీయమైన ప్రారంభ ధర రూ. 14.72 లక్షలు కాగా, డీజిల్ వేరియంట్ రూ. 17.98 లక్షల నుండి రూ. 50,000 ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ బోనస్‌తో ప్రారంభమవుతుందిలి.ఇది తన వినియోగదారులకు అత్యుత్తమ విలువను అందించడానికి తయారీదారు యొక్క నిబద్ధతను గట్టిగా చెబుతుంది. కస్టమర్-సెంట్రిక్ బ్రాండ్‌గా అత్యధిక విలువ ప్రతిపాదన మరియు రివార్డింగ్ యాజమాన్య అనుభవాన్ని అందించడంలో విశ్వసించే ఈ పండుగ ప్రయోజనాలు ఎంజి యొక్క నిబద్ధతకు నిదర్శనం.

అమేజాన్ ఫ్రెష్ సూపర్ వేల్యూ డేస్ తో ప్రపంచ కప్ సీజన్ సంబరం

నవతెలంగాణ- హైదరాబాద్

ప్రపంచ కప్ సీజన్, పండగలు ఆరంభమవుతున్న నేపథ్యంలో, 1 నుండి 7 అక్టోబర్ వరకు సూపర్ వేల్యూ డేస్ తో తాజా పండ్లు, కూరగాయలతో, మరియు ప్యాంట్రీ అవసరాలతో ఎన్నో స్నాక్స్, ప్రత్యేకంగా రూపొందించబడిన వంటకాలతో మీ అతిథులు, ప్రేమించిన వారికి ఆతిధ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉండండి. మీరు గేమ్-నైట్ సమావేశాన్ని నిర్వహిస్తున్నా లేదా మీకు ఇష్టమైన టీమ్ సోలో ను ప్రోత్సహిస్తున్నా, గొప్ప ఆఫర్స్ కి మీరు ఖచ్చితమైన గేమ్-టైమ్ చిరుతిండ్లు పొందండి. నిత్యావసరాలు, ప్యాకేజ్డ్ ఫుడ్స్, పర్సనల్ కేర్ మరియు బేబీ మరియు పెట్ కేర్ ఉత్పత్తులు పై 45% వరకు తగ్గింపు పొందండి. కస్టమర్స్ నెలవారీ నిత్యావసర వస్తువులను నిల్వ చేసుకోవచ్చు మరియు క్యాచ్, ఏరియల్, డాబర్, ఐటీసీ మరియు టాటా వంటి ప్రముఖ బ్రాండ్‌ల పై తాజా ఆఫర్‌లను ఒకే ఆన్‌లైన్ గమ్యస్థానం నుండి అనుకూలమైన డెలివరీ ఎంపికలలో పొందవచ్చు. ##HarGharMeinStadium క్రికెట్ మానియా స్టోర్ తో హర్ ఘర్ మే స్టేడియం కస్టమర్స్ కోసం ఉత్తమమైన కాలక్షేపం రిఫ్రెష్మెంట్స్ గా పని చేస్తుంది. వేళ్లు నాకి తినే రుచికరమైనవి, తాజాదనం కలిగించే పానీయాలు లేదా మిఠాయిల కోసం వెతుకుతుంటే, మీకు ఇష్టమైన స్నాక్స్ మరియు పానీయాలపై 60% వరకు తగ్గింపును మేము మీకు అందిస్తున్నాము. అంతేకాకుండా, సీజన్ అంతటా మిమ్మల్ని మీరు ఉత్సాహంగా ఉంచుకోవడానికి ఫార్మ్-ఫ్రెష్ యాపిల్స్ స్టోర్ నుండి రసం నిండిన యాపిల్స్ తో రాబోయే రుచికరమైన పండగలను జరుపుకోండి. అదనంగా, కస్టమర్‌లు కిరాణా సామాగ్రిని మరింత ఆదా చేసుకోవచ్చు మరియు డీల్స్ జోన్‌లో 40% వరకు తగ్గింపుతో గొప్ప ఆఫర్‌లను పొందవచ్చు.

ఫరెవర్ న్యూ ఇండియా 'ఏ టైమ్ ఫర్ 'గ్లామర్' ఆవిష్కరణ

నవతెలంగాణ- హైదరాబాద్

సమకాలీన ఫ్యాషన్ ఆఫర్లకు ప్రసిద్ధి చెందిన ఫరెవర్ న్యూ ఇండియా, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆటమ్ /వింటర్ 2023 కలెక్షన్ 'ఏ టైమ్ ఫర్ గ్లామర్'ని విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ తాజా కలెక్షన్ అన్ని కాలానుగుణ వేడుకలు, అధిక శక్తి సోయిరీలు, స్టైలిష్ విహారయాత్రల నుంచి అన్యదేశ గ్లోబల్ గమ్యస్థానాలకు వరకూ ప్రాధాన్య ఎంపికగా మారుతుందని హామీ ఇచ్చింది. ఫరెవర్ న్యూ ఇండియా బ్రాండ్ అంబాసిడర్ పూజా హెగ్డే ఈ అసాధారణమైన కలెక్షన్కు తన సంతకాన్ని జోడించారు. ఈ కలెక్షన్ వైవిధ్యతకు గురించి ఆమె "రిస్క్ తీసుకోవడానికి బయపడకండి, ఇది ఫ్యాషన్ని సరదాగా చేస్తుంది!" అని వెల్లడించారు.

మీడియా స్వేచ్ఛను హరిస్తే ఖబడ్దార్

పాలకుల బెదిరింపులకు భయపడేది లేదు

- జర్నలిస్టుల నిరసన ర్యాలీలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాలకులు మీడియా స్వేచ్ఛను హరిస్తే ఖబడ్దార్ అంటూ పలువురు వక్తలు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వమైనా, రాష్ట్ర ప్రభుత్వమైనా ఇలాంటి చర్యలకు పాల్పడటమంటే అది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో న్యూస్‌క్లిక్, వైర్ తదితర మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్ర వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. మీడియా స్వేచ్ఛను హరిస్తే ఖబర్దార్, ఢిల్లీ పోలీసుల వైఖరిని ఖండించండి, భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుదాం, రాజ్యాంగ హక్కులను గౌరవిద్దాం అంటూ ఈ సందర్భంగా జర్నలిస్టులు నినదించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐఎఫ్‌డబ్ల్యూజే), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్(హెచ్‌యూజే), తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీబీజేఏ)ల నేతృత్వంలో పాత్రికేయులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగాటీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన సభలో సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి, ప్రజాశక్తి మాజీ ఎడిటర్ ఎస్. వినయ్ కుమార్, ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారధి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ తదితరులతో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. తెలకపల్లి రవి మాట్లాడుతూ న్యూస్ క్లిక్‌పై రుజువుకు నిలవని, నిరాధారమైన ఆరోపణలు చేసి వారిని అకారణంగా అరెస్టు చేశారని విమర్శించారు.మీడియా అనేది మోడియాగా మారి, పత్రికా స్వేచ్ఛకు భంగం కలుగుతున్న ప్రస్తుత తరుణంలో న్యూస్‌క్లిక్‌పై జరిగిన దాడిని అర్థం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలు రోజురోజుకు హరించుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయ, అమిత్ చక్రవర్తిలను ఎందుకు అరెస్టు చేశారో స్పష్టత ఇవ్వాలన్నారు. కనీసం వారికి ఎఫ్ఐఆర్ కాపీ కూడా ఇవ్వలేదంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాసినా, మాట్లాడినా ఏదో ఒక నెపంతో అరెస్టులు, కేసులు, వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోందని గుర్తు చేశారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు నిరసనగా జర్నలిస్టులు తమ గళానికి, కలానికి పదును పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ మీడియా మీద, పౌర సంస్థల మీద ఉక్కుపాదం మోపడం సహించారనిదన్నారు. న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపైన, అందులో పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపైన ఢిల్లీ పోలీసులు దాడులు జరిపిన తీరు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు సోదాలు జరుపుతున్నారో, ఎందుకు అరెస్టులు చేస్తున్నారో చెప్పకుండా చీకటి రోజులను గుర్తు చేసే విధంగా ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తనకు వ్యతిరేకంగా వార్తా కథనాలు ఇస్తున్నారనే కక్షతో మీడియా సంస్థలను బెదిరించి తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. కఠినమైన ఉపా చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నామని చెప్తున్న పోలీసులు ముందుగా ఎఫ్ఐఆర్ ఎందుకు దాఖలు చేయడం లేదో చెప్పడం లేదని తెలిపారు. చైనా పెట్టుబడులను బూచిగా చూపి ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్నారని విమర్శించారు. కారణం చెప్పకుండా అరెస్టు చేయడం ప్రాథమిక హక్కుకు భంగం కలిగించడమేనన్నారు. మీడియా సంస్థపైన, జర్నలిస్టుల పైన పాలకులు చేస్తున్న దాడులను ఆపకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. వినయ్‌కుమార్ మాట్లాడుతూ 2021 నుంచి ప్రభుత్వానికి చెందిన వివిధ సంస్థలను ఉపయోగించి వరుస చర్యలతో న్యూస్‌క్లిక్‌ను లక్ష్యంగా ఎంచుకున్నారని తెలిపారు. తప్పుడు ఆరోపణలతో వేధిస్తున్నారని విమర్శించారు. పార్థసారధి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యవహారం అప్రజాస్వామికంగా ఉందని చెప్పారు. సాగర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడే వారిపై తప్పుడు ప్రచారం చేయటం కేంద్రానికి అలవాటుగా మారిందని విమర్శించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఈ. చంద్రశేఖర్, తన్నీరు శ్రీనివాస్, హెచ్‌యూజే అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు నవీన్, రాజశేఖర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం ఎప్పుడిస్తారు..

సీఎం ప్రకటించి ఆరు నెలలైనా అందని సాయం

- కరీంనగర్ జిల్లా చొప్పదండిలో రైతుల రాస్తారోకో
- వెంటనే పరిహారం అందించాలి : రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి





నవతెలంగాణ - చొప్పదండి

పంట నష్టపరిహారంపై సీఎం కేసీఆర్ ప్రకటించి ఆరు నెలలు దాటినా అందలేదు.. నష్టపరిహారం ఇంకెప్పుడిస్తారు.. ఆరు నెలలైనా అందలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని గుమ్లాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద శుక్రవారం రైతులు పెద్దఎత్తున రాస్తారోకో చేశారు. వారికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం, బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గం అభ్యర్థి కొంకటి శేఖర్ మద్దతు తెలిపారు. చొప్పదండి సీఐ గోపతి రవీందర్, ఎస్ఐ ఉపేంద్రచారి సిబ్బందితో కలిసి ఘటన స్థలంలో మోహరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఆరు నెలల కిందట చొప్పదండి మండలంలో వడగండ్ల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలో పర్యటించి పదివేల పంట నష్టపరిహారం అందించాలని అధికారులను ఆదేశించగా, సర్వే చేసిన అధికారులు నివేదిక పంపించారని చెప్పారు. ఆరు నెలలు అవుతున్నా పరిహారం అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వి.వంశీకృష్ణ, సీఐ రవీందర్ రైతులతో మాట్లాడారు. అధికారులతో చర్చించి పరిహారం అందేలా చూస్తామని చెప్పారు. ఈ క్రమంలో అధికారులకు రైతులకు మధ్య కొంత వాగ్వివాదం చోటుచేసుకుంది. రైతులు, నాయకులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, కనుమల్ల రాజశేఖర్, కళ్ళెపెల్లి అరవింద్, రైతు సంఘం నాయకులు గుర్రం రవీందర్‌రెడ్డి, నూనె శేఖర్, రాజన్నల తిరుపతి, సంబోజీ సునీల్, నెట్టు శ్రీనివాస్, పెద్ది వీరేశం, నూనె చందు, ఒగ్గు లింగయ్య, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



మీడియాపై దాడిని ఆపాలి..

- ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి
- నారాయణగూడ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావ్యతిరేక కార్యక్రమాలను నిరంతరం ఎండగడుతూ ప్రజలకు చేరువ చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాపై బీజేపీ ప్రభుత్వం దాడులను ఆపకపోతే ఉద్యమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి అన్నారు. న్యూస్‌క్లిక్ ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని ఢిల్లీ పోలీసులు క్రూరమైన ఉపా ఆరోపణలను ఉపయోగించి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్టు చెప్పారు. శుక్రవారం నారాయణగూడ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఢిల్లీలో పలువురు జర్నలిస్టుల ఇండ్లపై 'రైడ్' చేసి ల్యాప్‌టాప్‌లు, ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకోవడం దారుణమన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారతదేశం స్థానం దిగజారడం ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నాలుగో స్తంభంగా సూచించబడే మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడం సరికాదన్నారు. బీజేపీ ప్రభుత్వ దిక్కుమాలిన చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి అధికార అహంకారాన్ని దించుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువేరా, నాయకులు రమ్య, నాగేందర్, రమేష్, ప్రశాంత్, భారత్, చరణ్‌శ్రీ, శివ, శ్రీరామ్ పాల్గొన్నారు. మీడియాపై ఆంక్షలు విధించడం హేయమైన చర్య అని.. పత్రిక స్వేచ్ఛపై కేంద్రం దాడిని ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వద్ద కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు.


మరుగుజ్జులకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

- ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మరగుజ్జు వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య కోశాధికారి ఆర్ వెంకటేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2016 ఆర్‌పీడబ్ల్యూడీ కమిషనర్ సుమోటగా కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ అహంకార పూరితంగా మాట్లాడారనీ, వికలాంగులకు క్షమాపణ చెప్పకపోతే..జిల్లా పర్యటనలలో తమ నిరసనను తెలపాలని సూచించారు. రాజకీయ విమర్శల సందర్భంగా అంగవైకల్యాన్ని కించ పరుస్తూ మాట్లాడటం సంస్కారం కాదని తెలిపారు. గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్ష పార్టీల నాయకులను విమర్శిస్తూ 'సమ ఉజ్జీలతోనే మా పోటీ... మరగుజ్జులతో కాదు' అంటూ మరగుజ్జు వికలాంగుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడటం విజ్ఞత కాదని హితవు పలికారు. ఇది కేటీఆర్‌కు పరిపాటిగా మారిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీలో ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తు చేశారు. చట్టాలను గౌరవించాల్సిన వారే వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడటమేంటని ప్రశ్నించారు. వికలాంగుల హక్కుల చట్టం - 2016 - సెక్షన 92 (ఎ) ప్రకారం వైకల్యం గల ఏ వ్యక్తినైనా కించపరిచే ఉద్దేశంతో, ఏ స్థలంలోనైనా, బహిరంగంగానైనా ఉద్దేశ పూర్వకంగా అవమానించినా, భయపెట్టినా చట్ట రీత్యా నేరం అవుతుందని గుర్తు చేశారు. వారికి కనీసం ఆరు నెల్లనుంచి ఐదేండ్ల వరకు జైలు శిక్ష, జరిమానా వర్తిస్తున్నదని తెలిపారు.

అమెరికా ప్రతినిధుల సభ
స్పీకర్ తొలగింపు - పర్యవసానాలు



న్యూయార్క్:అమెరికా చరిత్రలో మొట్ట మొదటి సారి ప్రతినిధుల సభ స్పీకర్‌ను పదవి నుంచి తొలగించింది. రిపబ్లికన్ పార్టీకి చెందిన కెవిన్ మెకార్థీ ప్రతినిధుల సభ స్పీకర్‌గా తొమ్మిది నెలల క్రితమే ఎన్నికయ్యారు. మెకార్థీ పదవీచ్యుతుడు కావటానికి ప్రధాన కారణం సొంత పార్టీకే ప్రాతినిధ్యంవహిస్తున్న మట్ గెయిట్జ్. మెకార్థీని తొలగింపుకుగాను ఓటింగ్ జరగటానికి ముందు ఆయన తొలగింపు ఆవశ్యకతను గూర్చి సోషల్ మీడియాలో మట్ గెయిట్జ్ తీవ్ర ప్రచారం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల ప్రతిష్టంభన(షట్ డౌన్) సమస్యను అధిగమించేందుకు ప్రతినిధుల సభ ఆమోదించవలసిన ప్రభుత్వ వ్యయంలో ఉక్రెయిన్‌కు అమెరికా అందిస్తున్న సహాయాన్ని కూడా కలపటం కోసం మెకార్థీ ప్రతిపక్ష డెమోక్రాట్లతో రహస్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడని గెయిట్జ్ ఆరోపిం చాడు. అమెరికా రుణ సంక్షోభం గురించి ఆయన మాట్లాడాడు. మెకార్థీ తన పార్టీ కే అబద్దాలు చెబుతున్నాడని, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అవినీతి పై విచారణ జరపటానికి మెకార్థీ ఏమాత్రం ఆసక్తి చూపటం లేదని కూడా గెయిట్జ్ ఆరోపించాడు. ఈ కారణాలచేతనే మెకార్థీని స్పీకర్ పదవి నుంచి తప్పించవలసి వచ్చిందని ఆయన అన్నాడు.

అయితే ప్రతినిధుల సభలో ప్రతిపక్షమైన డెమోక్రాట్లు మెకార్థీని రక్షించటానికి ప్రయత్నించ లేదు. ఓటింగ్‌లో 208మంది డెమోక్రాట్లు మెకార్థీని వ్యతిరేకించారు. ప్రతినిధుల సభలో 216-210 ఓట్లతో మెకార్థీ తన పదవిని కోల్పోయాడు. కనీసం ఎనిమిది మంది రిపబ్లికన్ ప్రతినిధులు తమ పార్టీ ప్రతినిధి, స్పీకర్ మెకార్థీకి వ్యతిరేకంగా ఓట్లు వేశారు. (ఐదుగురు ఓటు వేసినా సరిపోతుంది). పైకి ఇది రిపబ్లికన్ పార్టీలో ఏర్పడిన సంక్షోభంగా కనపడుతుంది. ఒకవేళ ప్రభుత్వం షట్ డౌన్ అయితే, చట్టాల ఆమోదం ప్రక్రియ స్తంభిస్తే, ఆర్థిక వ్యవస్థ మరింతగా కుదేలయితే డెమోక్రాట్లకు వీటన్నిటినీ ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీమీదకు తోసే అవకాశం వస్తుంది. అయితే ఉక్రెయిన్‌కు చేస్తున్న వందల బిలియన్ల ఆర్థిక, ఆయుధ సహాయాన్ని ముగించటానికి ఈ సంక్షోభాన్ని రెండు పార్టీలు కలిసి వాడుకునే సాధ్యత కూడా ఉంది. ఉక్రెయిన్‌లో పెచ్చు మీరిన అవినీతి కారణంగా ఆ దేశానికి అపరిమితంగా చేస్తున్న సహాయాన్ని కొనసాగించ జాలమనే ఆలోచన అధ్యక్ష భవనంకు ఉందన్న సమాచారాన్ని గూఢచార వర్గాలు లీక్ చేశాయి. అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగనున్న సంవత్సరంలో ఉక్రెయిన్ కు వందల కోట్ల డాలర్లు సహాయం చేయటంపైన తీవ్రతరమౌతున్న బేధాభిప్రాయాల ప్రభావం అమెరికా రాజకీయాలపైన ఉంటుంది.

ఈలోపు ఈ రాజకీయ నాటకంలో ఎవరి పాత్రలను వారు పోషిస్తున్నారు. ఒకవైపు డెమోక్రాట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అనుకూల ధోరణిని ప్రదర్శిస్తున్నారు. 'ఆటలు ఆపి' ఉక్రెయిన్‌కు కావలసిన అదనపు 24బిలియన్ డాలర్ల సహాయాన్ని ఆమోదించాలని బైడెన్ అమెరికన్ కాంగ్రెస్‌ను డిమాండ్ చేశాడు. ఈ సహాయాన్ని ఆమోదిస్తే ఉక్రెయిన్‌కు అమెరికా ఇప్పటివరకు 137బిలియన్ డాలర్ల సహాయం అందించినట్టు అవుతుంది. ఈ నేపథ్యంలో బైడెన్‌కు, ఇతర డెమోక్రాట్లకు ప్రజామోదం 30శాతంకంటే తక్కువగా ఉంటోంది. అమెరికన్ కాంగ్రెస్ లోని ప్రతినిధుల సభకు ఎవరు స్పీకర్ అవుతారనే విషయంపైన అనేక పుకార్లు ఉన్నాయి. అమెరికన్ రాజ్యాంగాన్ని అనుసరించి ప్రతినిధుల సభకు స్పీకర్ కావటానికి సాంకేతికంగా సభలో సభ్యుడు కానవసరం లేదు. డోనాల్డ్ ట్రంప్‌ను స్పీకర్‌గా చేయటమూ ఒక సాధ్యత అనే పుకారు ఉంది. ఏమైనప్పటికీ ఉక్రెయిన్‌కు అమెరికా అపరిమితమైన సహాయాన్ని అందించే పరిస్థితి ఉండకపోవచ్చు.

చమురు సరఫరాలో
కోతలను కొనసాగిస్తున్న సౌదీ అరేబియా, రష్యా

మాస్కో :చమురు ఉత్పత్తిలోను, ఎగుమతుల్లోను ఈ సంవత్సరం చివరిదాకా స్వచ్ఛందంగా విధించుకున్న కోతలను కొనసాగిస్తామని సౌదీ అరేబియా, రష్యా ప్రకటించాయి. చమురు ఉత్పత్తిదారుల ఒపెక్ ప్లస్ గ్రూపులో ప్రధాన చమురు ఉత్పత్తిదారులైన ఈ దేశాలు వేరువేరు ప్రకటనలు చేశాయి. ఒపెక్ ప్లస్ గ్రూపుకు చెందిన మినిస్టీరియల్ మానిటరింగ్ ప్యానల్ ఆన్‌లైన్‌లో సమావేశమవటానికి ముందు ఈ ప్రకటనలు వెలువడ్డాయి.

సౌదీ అరేబియా తాను చేస్తున్న ఉత్పత్తిలో రోజుకు 10లక్షల బారెల్స్ ముడి చమురును తగ్గించుకుంటుందని ప్రకటించింది. నవంబర్, డిసెంబర్‌లో రోజుకు దాదాపు 90లక్షల బ్యారెల్స్ ముడిచమురును ఉత్పత్తి చేసినట్టు సౌదీ అరేబియా ఎనర్జీ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఉత్పత్తి చేసే క్రమంలో రోజుకు 10లక్షల బ్యారెల్స్ ముడిచమురు కోత అమలయ్యేలా చేస్తామని సదరు సౌదీ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే సంవత్సరం చివరిదాకా రోజుకు 3లక్షల బ్యారెల్స్ ముడి చమురును తన ఎగుమతుల్లో కోతను విధిస్తామని రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నొవాక్ ప్రకటించాడు. మార్కెట్ ను విశ్లేషిస్తూ పైన వివరించినట్టు ముడి చమురు ఎగుమతులలో కోతను అమలు చేస్తామని ఆయన చెప్పాడు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రకటించినట్టు రష్యా తన చమురు ఎగుమతిలో 5శాతం అంటే రోజుకు 5లక్షల బ్యారెల్స్ ముడిచమురును తగ్గించుకుంటుంది. ఈ తగ్గింపు మార్చి నుంచి సంవత్సరాంతంవరకూ కొనసాగుతుందని నొవాక్ వివరించాడు.



పెట్రోలియం ఎగుమతి చేస్తున్న దేశాల సంస్థ(ఒపెక్), రష్యాతోసహా దాని మిత్రదేశాలు తమ చమురు ఉత్పత్తిని ప్రపంచ డిమాండ్‌లో 2శాతాన్ని గత నవంబర్ నుంచి 2023వ సంవత్సరాంతం దాకా తగ్గించుకోవటానికి అంగీకరించాయి. ఆ తరువాత ఈ గ్రూపు తన కోతలను 2024దాకా కొనసాగించటానికి అంగీకరించింది. జులై నెలలో సౌదీ అరేబియా, రష్యా తమ చమురు సరఫరాలో కోతలను విధిస్తున్నట్టు ప్రకటించిన తరువాత ప్రపంచ మార్కెట్ లో చమురు ధర బ్యారెల్ కు 76డాలర్ల నుంచి వర్తమానంలో 89డాలర్లకు పెరిగింది.

దక్షిణ భారత భాగస్వాములను సత్కరించిన డ్యూరోప్లై

నవతెలంగాణ- హైదరాబాద్

భారతదేశ ప్రీమియం, అత్యంత అనుభవం కలిగిన ప్లైవుడ్ తయారీ సంస్థ ప్రముఖ సంస్థల్లో ఒకటైన డ్యూరోప్లై ఇటీ వల హైదరాబాద్లో నిర్వహించిన డ్యూరో లెజెండ్ కార్యక్రమంలో దక్షిణ భారతదేశానికి చెందిన నైపుణ్యం కలిగిన భాగస్వాములను సత్కరించింది. డ్యూరోప్లైకి చెందిన ఈ లెజెండ్ స్కిల్ పార్టనర్లలో చాలా మంది తరతరాలుగా కంపెనీతో ఉన్నారు. ఈ సందర్భంగా డ్యూరోప్లై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అఖిలేష్ చిట్లాంగియా మాట్లాడుతూ... డ్యూరోప్లై ఒక బ్రాండ్ ప్రీమియం నాణ్యతకు పర్యాయపదంగా మారిందన్నారు. డ్యూరోప్లై తాము పెనవేసుకున్న వినూత్నతల సంస్కృతి తమ పూర్తి దృష్టిని తమ కొనుగోలుదారులకు ఉత్తమ ఉత్పా దనలను అందజేసేందుకు వీలు కల్పిస్తుందన్నారు. నిబద్ధత కలిగిన నైపుణ్యవంత భాగస్వాములతో కొన్ని తరాలకు పైగా భాగస్వామ్యం కలిగి ఉన్నందుకు తాము అదృష్టవంతులం, వారి అభిరుచి డ్యూరోప్లై తత్వానికి అనుగుణంగా ఉంటుందన్నారు. తమ ఆర్కిటెక్చర్, ఇంటీ రియర్ సమాజంలో ఇటువంటి లెజెండ్లను సత్కరించడం, గుర్తించడం తమ వినయపూర్వక కర్తవ్యమన్నారు.